

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 125 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | గురువారం 26 డిసెంబర్ 2024 | వెల : 4/-




## గత ఏడాది అభివృద్ధి కొత్త పుంతలు తొక్కింది

- ఈరోజు కోట్లాది రూపాయలు విలువజేసే అభివృద్ధి ప్రాజెక్టులను శంకుస్థాపన చేస్తున్నాం
- కెన్-బెత్వా నధుల అనుసంధాన ప్రాజెక్టును ప్రారంభించిన మోదీ
- మధ్యప్రదేశ్ లోని ఖజురహోలో శంకుస్థాపన కార్యక్రమం
- రెండు నదుల నీటిని ప్రాజెక్టు నమూనాలో పోసిన మోదీ
- నదుల అనుసంధానం ద్వారా లక్షలాది రైతు కుటుంబాలకు లబ్ధి

# తమది పేదల ప్రభుత్వం

- ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల్లో దళిత క్రైస్తవులే అధికం
- పేదల ప్రభుత్వం ఉన్నప్పుడు మీకు న్యాయం జరుగుతుంది
- ఇందిరమ్మ ఇళ్లలో ఎక్కువగా దళిత, గిరిజన క్రైస్తవులకు లబ్ధి చేకూరుతుంది
- పంట బోనస్ కూడా కర్షకులకు మా ప్రభుత్వం ఇస్తోంది.
- మెదక్ చర్చితో అనుబంధాన్ని గుర్తుచేసుకున్న సీఎం రేవంత్




మెదక్

క్రిస్మస్ పర్వదాన్ని పురస్కరించుకుని మెదక్ సీఎస్ఐ చర్చ్‌లో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. మెదక్ చర్చి శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఏసు భక్తులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. వందేళ్లు పూర్తి చేసుకున్న మెదక్ చర్చి గొప్ప దేవాలయంగా గుర్తింపు పొందిందని తెలిపారు. చారిత్రక చర్చి అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు విడుదల చేసిందన్నారు. అలాగే మెదక్ చర్చితో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా రేవంత్ గుర్తుచేశారు. పీసీసీ అధ్యక్షుడుగా ఇక్కడికి వచ్చి ఆశీస్సులు తీసుకున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి హోదాలో ఈ చర్చికి వస్తానని ఆనాడు మాట ఇచ్చానని గుర్తుచేసుకున్నారు. శతాబ్ది ఉత్సవాలు, భక్తులతో క్రిస్మస్ జరుపుకోవాలనే ఇక్కడకు వచ్చానని తెలిపారు. తమది పేదల ప్రభుత్వమని.. పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు. - మిగతా3లో



## త్వరలోనే అతిషిని అరెస్టు చేస్తారు..

- ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ సంచలన వ్యాఖ్యలు
- తప్పుడు కేసులో ముఖ్యమంత్రి అతిషిని కేంద్ర ఏజెన్సీలు త్వరలోనే అరెస్టు చేయనున్నట్టు వ్యాఖ్య
- సీబీఐ, ఈడీ, ఐ-టీ ఏజెన్సీల మధ్య ఇటీవల సమావేశం జరిగింది
- తప్పుడు కేసులో సీఎంను అరెస్టు చేయాలనుకుంటున్నట్టు మాట్లాడుకున్నారు
- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాల పథకాన్ని తాను బతికుండగా ఆగిపోనీయను



## మహిళలను నమ్మించి మోసం చేసిన రేవంత్ రెడ్డి సర్కార్

- మహిళలకు నెలకు రూ. 2500 ఇస్తామని సీఎం ప్రకటిస్తారని మహిళలకు ఆశించారు.
- రాష్ట్రంలోని ఒక్కో ఆడబిడ్డకు ప్రభుత్వం రూ. 30 వేలు బాకీ పడింది
- 18 ఏళ్లు నిండిన ఆడపిల్లలకు స్కూటీ ఇవ్వలేదు
- తక్షణమే స్కూటీల పంపిణీ కార్యక్రమాన్ని మొదలుపెట్టాలని కవిత డిమాండ్
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

# అబద్దాల్లో కాంగ్రెస్‌కు ఆస్కార్ అవార్డు

- అంబేద్కర్‌ను అవమానించిన పార్టీ కాంగ్రెస్సే
- కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్
- అంబేద్కర్ ఆశయాలను అమలు చేస్తున్న పార్టీ బీజేపీ దేశ ప్రజల స్ఫూర్తి ప్రదాత వాజ్ పేయి.
- సిద్ధాంతానికి, నైతిక విలువలకు కట్టుబడి ప్రధాని పదవినే త్యజించిన మహనీయుడు..
- వాజ్ పేయి ఆశయాలను తూ.చ తప్పకుండా అమలు చేస్తున్న మోదీ ప్రభుత్వం



హైదరాబాద్

రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ ను అడుగడుగునా అవమానించిన పార్టీ కాంగ్రెస్, నేడు ఆయన పై మొసలి కన్నీరు కార్చడం విడ్డూరమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ విమర్శించారు. అబద్దాలను ప్రచారం చేయడంలో కాంగ్రెస్ గోబెల్స్ ను మించి పోయిందని, అబద్దాల్లో ఆస్కార్ అవార్డు ఇవ్వాల్సి వస్తే.. అది కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని ఎద్దేవా చేశారు. అంబేద్కర్ - మిగతా3లో

# పల్లెల్లో కనిపించని జోష్

- పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు రెడీ అవుతున్నా సర్కార్
- ఒకప్పుడు ఎన్నికల గడువుకు ఆరు నెలల ముందే గ్రామాల్లో హడావిడి మొదలయ్యేది
- టికెట్ల కోసం ఎమ్మెల్యేల దగ్గర క్యూకట్టి పైరవీలు చేసుకునేవారు
- పంచాయతీలను ఏకగ్రీవం చేసేందుకు గ్రామపెద్దలు కసరత్తు ప్రారంభించేవారు
- ఈసారి పరిస్థితి భిన్నంగా ఉంది. ఎక్కడా, ఎలాంటి సందడి కనిపించడం లేదు.



హైదరాబాద్

త్వరలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు సర్కార్ రెడీ అవుతున్నా, పల్లెల్లో మాత్రం జోష్ కనిపించడం లేదు... ఈ ఏడాది ఫిబ్రవరి మొదటి వారంలో సర్పంచుల పదవీ కాలం ముగిసింది. ఒకప్పుడు ఎన్నికల గడువుకు ఆరు నెలల ముందే గ్రామాల్లో హడావిడి మొదలయ్యేది. టికెట్ల కోసం ఎమ్మెల్యేల దగ్గర క్యూకట్టి పైరవీలు చేసుకునేవారు. పార్టీలు, కులాల వారీగా విందు రాజకీయాలు జోరుగా సాగేవి. కొన్నిచోట్ల చాటుమాటుగా సర్పంచ్పదవులకు వేలం పాటలు నిర్వహించేవారు. పంచాయతీలను ఏకగ్రీవం చేసేందుకు గ్రామపెద్దలు కసరత్తు ప్రారంభించేవారు. కానీ ఈసారి పరిస్థితి భిన్నంగా ఉంది. ఎక్కడా, ఎలాంటి సందడి కనిపించడం లేదు. ఒకప్పుడు గ్రామాల్లో సర్పంచ్ - మిగతా3లో

## అంబేద్కర్ బతికినన్ని రోజులు ఆయన్ను కాంగ్రెస్ అవమానించింది

- ఇంటింటికీ తిరిగి కాంగ్రెస్ నిజస్వరూపాన్ని తెలియజేయాలి..
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పిలుపు
- ఎన్నికల్లో పోటీ చేసిన అంబేద్కర్‌ను కాంగ్రెస్ ఓడించింది
- మంత్రిగా ఉన్న అంబేద్కర్‌తో నెహ్రూ రాజీనామా చేయించారు



హైదరాబాద్

ప్రజాస్వామ్యంపై మాట్లాడే హక్కు కాంగ్రెస్‌కు లేదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. అంబేద్కర్ బతికినన్ని రోజులు ఆయన్ను కాంగ్రెస్ అవమానించిందని అన్నారు. హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో వాజ్ పేయి శతజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల్లో పోటీ చేసిన అంబేద్కర్‌ను కాంగ్రెస్ ఓడించిందని తెలిపారు. మంత్రిగా ఉన్న - మిగతా3లో

# గత ఏడాది అభివృద్ధి కొత్త పుంతలు తొక్కింది

**ఖజురహో:** నధుల అనుసంధానంలో మొదటిదైన కెన్-బెత్వా నధుల అనుసంధాన ప్రాజెక్టును ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మధ్యప్రదేశ్‌లోని ఖజురహోలో బుధవారంనాడు ప్రారంభించారు. రెండు నదుల జలాలను ఆయన ప్రాజెక్టు నమూనాలో పోశారు. అనంతరం రిమోట్ బటన్ సాయంతో ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ శత జయంతిని పురస్కరించుకుని మోదీ ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. కెన్-బెత్వా రీవర్ లింకింగ్ నేషనల్ ప్రాజెక్టు ద్వారా మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్‌లోని వివిధ జిల్లాలకు ఇరిగేషన్ సౌకర్యాలు అందుబాటులోకి వచ్చి లక్షలాది మంది రైతు కుటుంబాలకు లబ్ధి చేకూరనుంది. తాగునీటి సౌకర్యం కూడా ఈ ప్రాంత వాసులకు లభ్యమవుతుంది. ప్రాజెక్టు శుంకుస్థాపన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మోదీ మాట్లాడుతూ, ఈరోజు యావత్ ప్రపంచం క్రిస్మమ్ వేడుక జరుపుకుంటోందని, దేశవిదేశాల్లోని క్రైస్తవులందరికీ శుభాకాంక్షలని అన్నారు. ముఖ్యమంత్రి మోహన్ లాల్ యాదవ్ సారధ్యంలోని మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఈ రోజుతో ఏడాది పూర్తి చేసుకుంటున్నందున ఆయనకు, బీజేపీ కార్యకర్తలకు, రాష్ట్ర ప్రజలకు అభినందలు తెలియజేస్తున్నానని చెప్పారు. గత ఏడాది అభివృద్ధి కొత్త పుంతలు తొక్కిందని, ఈరోజు కోట్లాది రూపాయలు విలువజేసే అభివృద్ధి ప్రాజెక్టులను శంకుస్థాపన చేస్తున్నామని చెప్పారు. కెన్-బెత్వా రీవర్ లింకింగ్ ప్రాజెక్టును కూడా ఇక్కడ శంకుస్థాపన చేస్తున్నామన్నారు. ఇదేరోజు భారతరత్న వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాలు జరుపుకొంటున్నామని, ఇది సుపరిపాలన పండుగని,




సుపరిపాలన అంటేనే బీజేపీ అని మోదీ అన్నారు.

**బుందేల్‌ఖండ్ ప్రజలకు కాంగ్రెస్ చేసిందేమీ లేదు**

ఈ సందర్భంగా మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ మాట్లాడుతూ, బుందేల్‌ఖండ్ ప్రజలకు ఏళ్ల తరబడి కాంగ్రెస్ అబద్ధాలు చెబుతూ వచ్చిందన్నారు. ఈ ప్రాంతానికి ప్యాకేజీ ఇస్తామని హామీలు ఇచ్చి నెరవేర్చలేదన్నారు. ఈరోజు బుందేల్‌ఖండ్‌లోని 11 జిల్లాలకు తాగునీరు, ఇరిగేషన్, ఇండస్ట్రీలకు జలాలు అందనున్నాయని చెప్పారు.

**వాజ్‌పేయి స్మారక స్టాంపు విడుదల**

కెన్-బెత్వా రివర్ లింగ్ ప్రాజెక్టు సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వాజ్‌పేయి శతజయంతిని పురస్కరించుకుని స్మారక తపాలా బిళ్లను, రూ.100 నాణేన్ని మోదీ విడుదల చేశారు. అటల్ గ్రామ్ సుశాన్ బిల్డింగ్‌లకు ప్రధాని శంకుస్థాపన చేశారు.

# లోయలో పడిన బస్సు.. ముగ్గురు మృతి



ఉత్తరాఖండ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. నైనిటల్ జిల్లాలో ప్రయాణికులతో వెళ్తున్న బస్సు లోయలో పడింది ఈ ఘటనలో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా.. పదుల సంఖ్యలో గాయపడ్డారు. బస్సు 27 మంది ప్రయాణికులతో అల్మోరా నుంచి హల్ద్వానీకి వెళ్తోంది. భీమ్‌తల్ నగర సమీపంలోని రాగానే బస్సు ఓ వంపు వద్ద అదుపుతప్పి 1,500 అడుగుల లోతైన లోయలోకి పడిపోయింది. ఈ ఘటనలో ముగ్గురు ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయారు. సుమారు 24 మంది గాయపడ్డారు. ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖ అధికారులు ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. దాదాపు 15 అంబులెన్స్‌లు ఘటనాస్థలికి చేరుకొన్నాయి. క్షతగాత్రులను రోప్‌ల సాయంతో రక్షించి ఆసుపత్రికి తరలించారు.

# త్వరలోనే అతిషిని అరెస్టు చేస్తారు



**న్యూఢిల్లీ:** ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందే తప్పుడు కేసులో ముఖ్యమంత్రి అతిషిని కేంద్ర ఏజెన్సీలు త్వరలోనే అరెస్టు చేయనున్నట్టు వ్యాఖ్యానించారు. అతిషితో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేజ్రీవాల్ మాట్లాడుతూ, సీబీఐ, ఈడీ, ఐ-టీ ఏజెన్సీల మధ్య ఇటీవల సమావేశం జరిగిందని, తప్పుడు కేసులో సీఎంను అరెస్టు చేయాలనుకుంటున్నట్టు మాట్లాడుకున్నారని, ఆ సమాచారం తన వద్ద ఉందని చెప్పారు. సీఎం అరెస్టుకు ముందే తన నివాసంలోనూ సౌరభ్ భరద్వాజ్ ఇతర ఆప్ నేతల ఇళ్లలోనూ కేంద్ర ఏజెన్సీలు సోదాలు నిర్వహిస్తాయని అన్నారు. "గత పదేళ్లలో ఢిల్లీకి బీజేపీ చేసిందేమీ లేదు. కేజ్రీవాల్‌ను నిదించడమే పనిగా పెట్టుకుని ఇప్పుడు ఓట్లు అడుగుతున్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ చేసిన పనుల ఆధారంగానే ప్రచారం సాగిస్తోంది" అని మాజీ సీఎం చెప్పారు. ఆప్ ప్రభుత్వం సీనియర్ సిటిజన్ల వైద్య సాయం కోసం 'మహిళా సమ్మాన్ యోజన' సహా పలు పథకాలను ఆప్ ప్రభుత్వం తెచ్చిందన్నారు. వీటి కోసం ప్రజలు రిజిస్ట్రేషన్ చేయించుకోవడం బీజేపీకి నచ్చడం లేదన్నారు. ఢిల్లీ క్యాబినెట్ ఇప్పటికే రూ.1,000 అలవెన్స్‌ను ఆమోదించిందని, నోటిఫికేషన్ కూడా జారీ చేసిందని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాల పథకాన్ని తాను బతికుండగా ఆగిపోనీయనని చెప్పారు.

**అరెస్టు చేసినా...**

కాగా, ఢిల్లీలోని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాలను నిలిపివేసేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందనే విశ్వసనీయ సమావేశం కేజ్రీవాల్ వద్ద ఉందని అతిషి తెలిపారు. "వాళు నన్ను అరెస్టు చేసినా న్యాయవ్యవస్థ, రాజ్యాంగంపై నాకు నమ్మకం ఉంది. తప్పుడు ఆరోపణలు చేసినా తప్పనిసరిగా బెయిల్ వస్తుందనే నమ్మకం ఉంది" అని సీఎం అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు వచ్చే ఏడాది ఫిబ్రవరిలో జరగాల్సి ఉన్నాయి.

# ఢిల్లీని కమ్మేసిన దట్టమైన పొగమంచు.. విమానాల రాకపోకలకు అంతరాయం..!

దేశ రాజధాని ఢిల్లీని దట్టమైన పొగమంచు కమ్మేసింది. ఉష్ణోగ్రతలు భారీగా పడిపోయాయి. ఈ క్రమంలో బుధవారం ఉదయం ఢిల్లీలోని కొన్ని ప్రాంతాల్లో దట్టమైన పొగమంచు ఆవరించింది. ఓ వైపు ఆకాశం మేఘావృతమై ఉండగా.. మరో వైపు చలితో జనం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మంగళవారం రాత్రి నగరంలో పలుచోట్ల జల్లులు కురవడంతో నగరం ఒక్కసారిగా చలి కొనసాగుతున్నది. నగరంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 22 డిగ్రీలు, కనిష్ఠంగా 9 డిగ్రీల వరకు ఉండొచ్చని చెప్పింది. ఈ సీజన్‌లో పగటి ఉష్ణోగ్రత సాధారణం కంటే కొంచెం ఎక్కువగా ఉన్నప్పటికీ మంగళవారం రాత్రి ఢిల్లీలోని కొన్ని ప్రాంతాల్లో వర్షం కురిసింది. సెంట్రల్, సౌత్, ఈస్ట్ ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో వానపడింది. గరిష్ట ఉష్ణోగ్రత 20.8 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. ఇది సీజన్‌లో సాధారణం కంటే గరిష్ఠ ఉష్ణోగ్రత కావడం విశేషం. ఇక ఢిల్లీలో వాయు కాలష్యం స్వల్పంగా తగ్గింది. బుధవారం 6 గంటలకు ఏక్యూఐ 363గా నమోదైంది. ప్రస్తుతం ఢిల్లీలో గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ స్టేజ్-4 అమలవుతున్నది. ఇందులో భాగంగా నిర్మాణ కార్యకలాపాలపై పూర్తిగా నిషేధం అమలులో ఉంటుంది. నగరంలో ట్రక్కులు ప్రవేశించకుండా నిషేధం ఉంటుంది. విమానాల రాకపోకలకు అంతరాయం.. నగరవ్యాప్తంగా భారీగా పొగమంచు నేపథ్యంలో విమానాల రాకపోకలకు అంతరాయం కలుగుతుందని ఢిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయం ప్రయాణికులకు తెలిపింది. విమానాలు



ఆలస్యం కావడంతో పాటు రద్దయ్యే అవకాశాలున్నాయని పేర్కొంది. అప్‌డేట్స్ కోసం విమానాయాన సంస్థలను సంప్రదించాల్సిందిగా ప్రయాణికులకు సూచించింది. విమాన షెడ్యూల్‌ల కోసం విమానయాన సంస్థలతో తనిఖీ చేయాలని ప్రయాణికులను కోరారు. ఇండిగో ఎయిర్‌లైన్స్ కూడా ప్రయాణికులు విమానాశ్రయానికి బయలుదేరే ముందు.. విమాన స్టేటస్‌ని చూసుకోవాలని కోరింది. పొగమంచు కారణంగా రైలు సర్వీసులకు అంతరాయం కలిగింది. పొగమంచు కారణంగా ఢిల్లీకి వెళ్లే కనీసం 20 రైళ్లు ఆలస్యంగా నడిచాయి. ప్రభావిత రైళ్లలో గోవా ఎక్స్‌ప్రెస్, పూర్వా ఎక్స్‌ప్రెస్, కాళింది ఎక్స్‌ప్రెస్ మరియు రేవా-ఆనంద్ విహార్ టెర్మినల్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ ఉన్నాయి.

# ఈసీపై కాంగ్రెస్ కేసు



**న్యూఢిల్లీ :** కేంద్ర ఎన్నికల సంఘానికి , కాంగ్రెస్‌కు మధ్య వివాదం మరింత ముదిరింది. ఇప్పటికే.. ఎన్నికల నిర్వహణపై పలు ఆరోపణలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ.. తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకుంది.. ఎన్నికల నిర్వహణ నియమాలను సవరిస్తూ ఎన్నికల సంఘం ఇటీవల జారీ చేసిన ఆదేశాలను కాంగ్రెస్ పార్టీ సుప్రీం కోర్టులో సవాల్ చేసింది. ఎన్నికల ప్రక్రియపై నిజాయితీ వేగంగా తుడిచిపెట్టుకుపోతోందని, దాన్ని పునరుద్ధరించడంలో సుప్రీంకోర్టు తోడ్పాటు అందించగలదని పిటిషన్ దాఖలు చేసిన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్ తెలిపారు.ఎన్నికలకు సంబంధించిన ఎలక్ట్రానిక్ రికార్డులను ఎవరైనా తనిఖీ చేసేందుకు అనుమతించే నిబంధనల్లో ఎన్నికల సంఘం మార్పులు చేసింది. పోలింగ్‌కు సంబంధించిన సీసీ టీవీ ఫుటేజ్, వెబ్‌కాస్టింగ్ రికార్డులను, అభ్యర్థులకు చెందిన వీడియో రికార్డులను తనిఖీ చేయకుండా నిషేధం విధించింది. ఎన్నికల సంఘం సిఫార్సు మేరకు ఎన్నికల నిర్వహణ నిబంధనలను కేంద్ర న్యాయశాఖ సవరించింది.ఎన్నికల సంఘం నిర్ణయాన్ని కాంగ్రెస్ తీవ్రంగా ఖండించింది. స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించాల్సిన ఎన్నికల కమిషన్ ఏకపక్షంగా, ప్రజలతో సంప్రదింపులు లేకుండా ఎన్నికల ప్రక్రియ నిబంధనల్లో మార్పులు చేయడం దారుణమంటూ కాంగ్రెస్ నేతలు పేర్కొంటున్నారు. ఎన్నికల నిర్వహణపై కాంగ్రెస్ చేసిన ఆరోపణలను ఈసీ తోసిపుచ్చింది. మరోవైపు మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాంటి అవకతవకలు జరగలేదని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది.. ప్రతి నియోజకవర్గంలో 10 వేల బోగస్ ఓట్లను చేర్పించారన్న ఆరోపణల్లో నిజం లేదని కూడా ఎన్నికల సంఘం వెల్లడించింది.

# పీవీ సింధు పెళ్లి జరిగిన రిసార్టు విశేషాలు మీకు తెలుసా?

**హైదరాబాద్:** బ్యాడ్మింటన్ ప్లేయర్ పీవీ సింధు హైదరాబాదీ వ్యాపారవేత్త వెంకట దత్త సాయిని పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే. ఆ జంట ఉదయ్‌పూర్‌లోని ఓ రిసార్టులో పెళ్లాడారు. ఆ వెడ్డింగ్ వేదిక గురించి కొన్ని విషయాలు తెలుసుకుందాం. చాలా విలాసవంతమైన, ప్రత్యేకమైన రఫేల్స్ ఉదయ్‌పూర్ రిసార్టులో సింధు పెళ్లి జరిగింది. ఆ కళ్యాణ వేదిక ఇప్పుడు టాక్ ఆఫ్ ద టౌన్‌గా మారింది. సుందరమైన ప్రదేశంలో ఉన్న ఆ ఫైవ్ స్టార్ స్పాట్.. సింధు జీవితంలో ఓ ప్రత్యేకంగా నిలిచింది. 21 ఎకరాలు ఉన్న ఆ ప్యాలెస్ .. ఫ్రెంచ్ ఆల్ట్రా లగ్జరీ బ్రాండ్ రఫేల్స్ హొటల్స్ అండ్ రిసార్ట్స్ ప్రాపర్టీగా గుర్తింపు ఉన్నది. సింగపూర్‌కు చెందిన రఫేల్స్ హొటల్ కూడా ఆ వేదికలోనే ఉన్నట్లు తెలిసింది. ఉదయ్ సాగర్ చెరువు మధ్యలో ఆ హొటల్ ఉంది. అరావలీ పర్వత అందాలు అక్కడ పర్యాటకుల్ని అమితంగా ఆకర్షిస్తుంటాయి. రిసార్టులోని వృక్షాలు, జంతువులు కూడా స్పెషల్ అట్రాక్షన్‌గా నిలుస్తాయి. ఆ ఖరీదైన హొటల్‌లో ఒక రాత్రి అకామిడేషన్ సుమారు లక్ష వరకు ఉంటుందని భావిస్తున్నారు. ప్రైవేట్ పూల్స్, ఆర్ట్‌వర్క్స్, లాన్లు.. ఎంతో ప్రత్యేకంగా, ఆకర్షణీయంగా ఉంటాయి. యురోప్‌కు చెందిన పల్లాడియన్ ఆర్కిటెక్చర్ స్టయిల్‌లో ఆ హొటల్ ప్రాపర్టీని డెకరేట్ చేశారు. రాజ్‌పుత్-మొఘల్ ప్రావీణ్యం కూడా ఆ హొటల్ అందాల్లో కనిపిస్తుంది. చాలా లగ్జరీ రూమ్‌లు, సూట్‌లు ఉన్నాయి. డైనింగ్, స్పా, రఫేల్స్ లాంగ్ బార్, రైటర్స్ బార్ ఉన్నాయి. క్రికెటర్ హార్దిక్ పాండ్యా, అతని మాజీ భార్య నటాషా స్టాన్‌కోవిక్.. గత ఏడాది ఈ హొటల్‌లోనే తమ వెడ్డింగ్ స్మృతులను గుర్తు చేసుకున్నారు.



## పార్లమెంట్ సమీపంలో వ్యక్తి ఆత్మహత్యాయత్నం

దేశ రాజధాని ఢిల్లీలోని పార్లమెంట్ భవనం సమీపంలో కలకలం రేగింది. ఓ వ్యక్తి ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకున్నాడు. లోకల్ పోలీసులు, రైల్వే పోలీసులు, స్థానికులు తక్షణమే స్పందించి మంటలను ఆర్పేశారు. అతడిని రామ్ మనోహర్ లోహియా ఆస్పత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఢిల్లీ పోలీసులు తెలిపారు. ఘటనకు పాల్పడిన వ్యక్తి ఉత్తరప్రదేశ్ రాష్ట్రం, బాగ్‌పట్ జిల్లాకు చెందిన జితేంద్రగా గుర్తించారు. పార్లమెంట్ సమీపంలోని రైల్వే భవన్ ఆవరణలో బుధవారం సాయంత్రం ఈ ఘటన చోటుచేసుకుంది.



## ఆ పబ్లిక్ నోటీసులు తప్పుడువి..
## ఇదంతా బీజేపీ కుట్ర : ఢిల్లీ సీఎం అతిషి




ఇవాళ పత్రికల్లో వచ్చిన పబ్లిక్ నోటీసులు తప్పుడువని, అదంతా బీజేపీ కుట్ర అని ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి అన్నారు. ఆప్ ప్రభుత్వాన్ని బ్లేమ్ చేయడం కోసం బీజేపీ నేతలు కొంతమంది అధికారులపై ఒత్తిడి తెచ్చి ఆ పబ్లిక్ నోటీస్‌లు వచ్చేలా చేశారని ఆమె ఆరోపించారు. మహిళా సమ్మాన్ యోజన, వృద్ధులకు ఉచిత వైద్యం అందించే సంజీవని యోజన పథకాలను నోటిఫై చేయలేదని ఇవాళ ఢిల్లీ ప్రభుత్వం పబ్లిక్ నోటీస్ రిలీజ్ చేసింది. ఆ నోటీస్ ఢిల్లీలోని అన్ని ప్రధాన పత్రికల్లో అచ్చయ్యింది. దాంతో ఎన్నికల్లో ఓట్ల కోసం హామీలు ఇచ్చిన కేజ్రీవాల్.. ఇప్పుడు వాటిని తుంగలో తొక్కుతున్నారని, మహిళా సమ్మాన్ యోజన పథకాన్ని నోటిఫై చేయలేదని ఆప్ సర్కారు పబ్లిక్ నోటీస్ ఇవ్వడం ద్వారా ప్రజలకు ఇచ్చిన మాట తప్పిందని బీజేపీ నేతలు విమర్శించారు. ఈ నేపథ్యంలో ఈ అంశంపై ఢిల్లీ సీఎం అతిషి స్పందించారు. 'ఇవాళ వార్తా పత్రికల్లో అచ్చయిన పబ్లిక్ నోటీస్‌లు తప్పుడువి. బీజేపీ నేతల ఒత్తిడి మేరకు ప్రభుత్వంలోని కొందరు అధికారులు ఆ నోటీస్‌లు ఇచ్చారు. ఇదంతా బీజేపీ కుట్ర. ఈ తప్పుడు నోటీస్ ఇచ్చిన అధికారులపై పాలనా యంత్రాంగం, పోలీసులు తగిన చర్యలు తీసుకుంటారు. మహిళా సమ్మాన్ యోజన, సంజీవని యోజన పథకాలు ఇప్పటికే ప్రజా బాహుళ్యంలోకి వెళ్లాయి. వాటిని కచ్చితంగా అమల్లోకి తీసుకొస్తాం' అని సీఎం అతిషి హామీ ఇచ్చారు.

## భక్తజన సంద్రంగా శబరిమల

**తిరువనంతపురం :** శబరి మల భక్తజనసంద్రంగా మారింది. శబరిమలకు రికార్డు స్థాయిలో అయ్యప్ప భక్తులు పోటెత్తుతున్నారు. శరణుఘోషతో శబరిమల ప్రతిధ్వనిస్తోంది. కిలో మీటర్ల మేర క్యూ లైన్లు కిక్కిరిసిపోతున్నాయి. అయ్యప్ప దర్శనం కోసం 12 గంటలకు పైగా సమయం పడుతోంది. సోమవారం సన్నిధానాన్ని దర్శించుకున్న భక్తుల సంఖ్య లక్ష మార్క్ ను టచ్ చేసింది. లక్షా ఆరు వేల మంది భక్తులు అయ్యప్ప సన్నిధానాన్ని దర్శించారు. ఈ సీజన్‌లో ఇది రికార్డు. అయ్యప్ప నెల దర్శనం, నక్షత్ర దర్శనాల కోసం భక్తులు ముందుస్తుగా రిజర్వేషన్ చేసుకుని తరలివచ్చారు. స్పాట్ బుకింగ్ ద్వారా 22,769 మంది దర్శనాలు చేసుకున్నారు.ఇక ఈ సీజన్‌లో నిన్నటి వరకు మొత్తం30,78,050 మంది భక్తులు శబరిమలను సందర్శించారు. గతేడాది కంటే ఈసారి 4, 45,000 మంది భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. రద్దీ అంతకంతకూ పెరుగుతూనే ఉంది. ఇక ఇవ్వాల్టి నుంచి రష్ మరింత పెరిగే అవకాశం వుంది. ఇప్పటికే కిలోమీటర్ల మేర క్యూ లైన్‌లు కిటకిటలాడుతున్నాయి. రెండు మూడు రోజుల క్రితం వరకు భక్తుల సంఖ్య 80 వేల వరకు ఉండేది. భక్తుల సంఖ్య లక్షను క్రాస్ చేసింది. కానీ ఏర్పాట్లు ఆ స్థాయిలో లేకపోవడంపై భక్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రద్దీ వేల సంఖ్యలో ఉంటే క్రమబద్ధీకరించడానికి పోలీసుల సంఖ్య వందల్లో కూడా లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

# అబద్ధాల్లో కాంగ్రెస్‌కు ఆస్కార్ అవార్డు

-మొదటిపేజీ తరువాయి

గురించి మాట్లాడుతున్న కాంగ్రెస్ హయాంలో భారతరత్న అవార్డు అంబేద్కర్ కు ఎందుకు ఇవ్వలేదో సమాధానం చెప్పాలన్నారు. పార్టీ 1954 నుండి 1988 వరకు నెహ్రూ, ఇందిరా, కామరాజ్ సహా 21 మందికి భారతరత్న అవార్డును ప్రకటించారు. కానీ రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ కు మాత్రం ఇవ్వలేదు. ఆయన ఎందులో తక్కువ. ఆయన చేసిన తప్పేంది? అని ప్రశ్నించారు. వాజ్ పేయి జయంతి సందర్భం గా హైదరాబాద్ లోని నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు, బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ కె.లక్ష్మణ్, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్. కుమార్ తదితరులతో కలిసి మాజీ ప్రధాని వాజ్ పేయి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారితో కలిసి బీజేవైఎం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ ఏమన్నారంటే. మాజీ ప్రధానమంత్రి, భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయి జయంతి సందర్భంగా ఘనంగా కార్యక్రమాలు నిర్వహించుకోవడం సంతోషం. భారతదేశ



వైభవాన్ని, నైతిక విలువలను ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పిన నేత వాజ్ పేయి. దేశ ప్రజలకు స్ఫూర్తి ప్రదాత వాజ్ పేయి. ప్రోక్రాన్ అణుపరీక్షలు, స్వర్ణ చతుర్భుజీ, గ్రామీణ సడక్ యోజన వారి చలువే. పార్లమెంట్ లో బలనిరూపణ విషయంలో అనేక మంది ఇతర పార్టీలో ప్రభుత్వానికి మద్దతిచ్చేందుకు సిద్ధంగా ఉన్నా, నీతి, నిజాయితీగా వ్యవహరించి పదవిని కోల్పోయిన మహనీయుడు వాజ్ పేయి. అంబేద్కర్ స్ఫూర్తితో వాజ్ పేయి నడిచారు. వాజ్ పేయి అడుగుజాడల్లో ఆయన ఆశయాలను తూ.చ తప్పకుండా అమలు చేస్తున్న వ్యక్తి ప్రధాని నరేంద్రమోదీజీ. అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న నాయకుడు. నాటి కేసీఆర్, నేటి రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలకు 70 ఎంఎం సినిమాలు, గ్రాఫిక్స్ చూపుతూ ప్రజలను మోసం చేస్తోందే తప్ప ఇచ్చిన హామీలను మాత్రం అమలు చేయడం లేదు. అంబేద్కర్ విషయంలో అబద్దాలను ప్రచారం చేస్తున్నారు. అబద్దాలను ప్రచారం చేయడంలో ఆస్కార్ ను మించి అవార్డు ఇవ్వాల్సి వస్తే అది కాంగ్రెస్ పార్టీకే దక్కుతుంది. అంబేద్కర్ ను అడుగడుగునా అవమానించి కాంగ్రెస్ పార్టీ. రెండు సార్లు లోక్ సభ ఎన్నికల్లో ఓడించేందుకు స్వయంగా నెహ్రూ ప్రచారం చేశారు. పార్లమెంట్ సెంట్రల్ హాల్లో అంబేద్కర్ చిత్ర పటాన్ని ఏర్పాటు చేసేందుకు కూడా అంగీకరించని దుర్మార్గపు పార్టీ కాంగ్రెస్ పార్టీ. దళిత వ్యతిరేక పార్టీ. 1954 నుండి 1988 వరకు నెహ్రూ, ఇందిరాగాంధీ వరకు 21 మందికి భారత రత్న ఇస్తే... అంబేద్కర్ కు మాత్రం ఆ అవార్డు ఇవ్వకుండా అవమానించిన మోసపూరిత పార్టీ కాంగ్రెస్.

అంబేద్కర్ ఆశయాలను తూ.చ తప్పకుండా అమలు చేస్తున్న పార్టీ బీజేపీ. అంబేద్కర్ పంచ్ తీర్థ్ ను ఏర్పాటు చేసి ఆయన ఖ్యాతిని దశదిశలా చాటి చెబుతున్న పార్టీ బీజేపీ. వారికి భారత రత్న అవార్డు ఇచ్చి గౌరవించిన పార్టీ బీజేపీ.

# పల్లెల్లో కనిపించని జోష్

-మొదటిపేజీ తరువాయి

పదవికి మంచి క్రేజ్ ఉండేది. ఫండ్స్, పవర్స్ ఉండడం వల్ల ఓ పది పనులు చేస్తే.. పేరు రావడంతో పాటు చేతిలో నాలుగు పైసలు ఆడేవి. కానీ గడిచిన పదేండ్లలో పరిస్థితి మారిపోయింది. ఎన్నికల్లో లక్షలకు లక్షలు ఖర్చు పెట్టి గెలిస్తే, అప్పటి ప్రభుత్వం పల్లె ప్రగతి పేరుతో సర్పంచులపై పనుల భారం మోపింది. మెడ మీద కత్తి పెట్టి మరీ పనులు చేయించింది. దీంతో దొరికినకాడల్లా మిత్తికి తెచ్చి, నగలు కుదవబెట్టి, చివరికి భార్య మెడలో పుస్తెలమ్మి సర్పంచ్లు పనులు చేశారు. కానీ తర్వాత బిల్లులు ఇవ్వకపోవడంతో సర్పంచులంతా అప్పులపాలయ్యారు. ఈ క్రమంలో అప్పుల వాళ్ల వేధింపులు భరించలేక దాదాపు 60 మంది సర్పంచులు ఆత్మహత్య చేసుకున్నారు. ఇప్పటికీ బకాయిల కోసం తిరుగుతున్న మాజీ సర్పంచులను చూసి గ్రామాల్లో చాలామంది ఆ పదవి పేరు చెప్తేనే ఆమడదూరం పోతున్నారు. అందుకే ప్రభుత్వం ఓవైపు ఎన్నికలకు రెడీ అవుతున్నా.. పల్లెల్లో మాత్రం జోష్ కనిపించడం లేదని పలువురు చెబుతున్నారు.గత పదేండ్లలో అప్పటి సర్కార్ వ్యవహరించిన తీరుతో పంచాయతీల్లో అభివృద్ధి సంగతేమో గానీ, సర్పంచులు మాత్రం అప్పులపాలై రోడ్డునపడ్డారు. అప్పటి మంత్రులు, ఎమ్మెల్యేల ఆదేశాలతో ఎలాంటి సర్క్యులర్లు, జీవోలు లేకుండా సర్పంచులు పల్లెల్లో అభివృద్ధి పనులు చేపట్టారు. పల్లె ప్రగతి పనుల్లో భాగంగా పల్లె ప్రకృతి వనాలు, రైతు వేదికలు, వైకుంఠధామాలు, మన ఊరు- మన బడి పనులు చేయడంతో పాటు క్రీడా ప్రాంగణాలు నిర్మించారు. వీధిలైట్ల నిర్వహణ, మురుగు కాలువల నిర్మాణం, మిషన్ భగీరథ, పారిశుధ్యం తదితర పనుల కోసం సొంతంగా ఖర్చు చేశారు.ఈ క్రమంలో చాలామంది సర్పంచులు 3 నుంచి 5 రూపాయల మిత్తికి అప్పులు తెచ్చారు. ఇంకొందరు సర్పంచులు భార్య మెడలోని పుస్తెలమ్మి మరీ అభివృద్ధి పనులు చేపట్టారు. కానీ సర్కార్ నుంచి బిల్లులు రాకపోవడం, వడ్డీల భారం రోజురోజుకు పెరిగిపోవడంతో చేసిన అప్పులు తీర్చలేక ఆగమయ్యారు. అప్పులవాళ్ల వేధింపులు భరించలేక దాదాపు 60 మందికి పైగా సర్పంచులు ఆత్మహత్య చేసుకున్నారు. వందలాది మంది తమ పదవులకు రాజీనామా చేశారు. అప్పటి మంత్రి కేటీఆర్ నియోజకవర్గం సిరిసిల్లలోని ఇల్లంతకుంట మండలం సోమారాంపేట సర్పంచ్ వద్దే ఆనంద్ రెడ్డి బిల్లులు రాక ఆత్మహత్య చేసుకున్నారు.హనుమకొండ జిల్లా పరకాల మండలం హైబోట్ పల్లి సర్పంచ్ కంచ కుమారస్వామి సూసైడ్చేసుకున్నారు. కాగా, అప్పులు చేసి ఆయన కట్టించిన శ్మశాన వాటికలో కుమారస్వామి డెడ్బాడీకే తొలి దహన సంస్కారం కావడం అప్పట్లో కలచివేసింది. రంగారెడ్డి జిల్లా కాశగూడెం గ్రామ సర్పంచ్ అజారుద్దీన్, సంగారెడ్డి జిల్లా నాగిల్గిద్ద మండలం మావి నేల సర్పంచ్ చంద్రప్ప ఇలా.. చెప్పుకుంటూ పోతే ఒక్కొక్కరిది ఒక్కో దీనగాథ! సర్పంచులెవరో ముందే నిర్ణయించే వీడీసీ(విలేజ్డెవల ప్మెంట్కమిటీ)ల ప్రభావం ఉన్న నిజామాబాద్, నిర్మల్ లాంటి జిల్లాల్లోనూ, రాయ్సెంటర్ల ఎఫెక్ట్ఉన్న ఆదిలాబాద్జిల్లాలోనూ ఇదే పరిస్థితి! ఆదాయం ఎక్కువగా ఉండే గ్రామాల్లోనూ ఎన్నికలపై చర్చ జరగడం లేదు. గతంలో అప్పులపాలైన మాజీ సర్పంచులను, బిల్లుల కోసం నేటికీ తిరుగుతున్న వాళ్ల తిప్పలను చూసే చాలామందికి పంచాయతీ ఎన్నికలంటే ఏవగింపు కలిగిందనిఅందువల్లే ఎవరూ పోటీకి ఆసక్తి చూపడం లేదంటున్నారు. అందువల్లే గ్రామాల్లో సందడి కనిపించడం లేదని విశ్లేషకులు చెప్తున్నారు. ఇప్పటికే చాలా చోట్ల మాజీ సర్పంచులు ఈసారి ఎన్నికల బరి నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటిస్తున్నారు. పంచాయతీల్లో ఫండ్స్ లేకపోవడం, సర్పంచుల అధికారాలకు కత్తెర వేయడమే ఇందుకు కారణమని స్పష్టం చేస్తున్నారు. రాష్ట్రంలో 12,769 గ్రామ పంచాయతీలు ఉండగా.. అన్నిచోట్లా పల్లెప్రగతి పనులు చేపట్టాలని నాటి సర్కార్ ఆదేశించింది. కలెక్టర్లను రంగంలోకి దింపి, పనులను పరుగు పెట్టించింది. పనులు ప్రారంభించని సర్పంచులపై చర్యలు తీసుకుంటామని బెదిరించింది. దీంతో సర్పం చులు దొరికినకాడల్లా అప్పులు తెచ్చి అభివృద్ధి పనులు చేపట్టారు. ఈ క్రమంలో ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లించాల్సిన గతప్రభుత్వం సర్పంచులకు వేల కోట్లలో బిల్లులు పెండింగ్పెడ్తూ వచ్చింది.ఎన్నికల ముందు కొంత మొత్తం క్లియర్ చేసినప్పటికీ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే నాటికి సర్పంచులకు ఏకంగా రూ.1,300 కోట్లకు పైగా బిల్లులు పెండింగ్పడ్డాయి. ప్రభుత్వం మారాక ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులకు సంబంధించి దాదాపు రూ.750 కోట్ల బిల్లులు చెల్లించగా, మరో రూ.450 కోట్లు నేటికీ పెండింగ్లోనే ఉన్నట్లు సర్పంచులు చెప్తున్నారు. ఈ బిల్లుల కోసం ఇప్పటికీ ఆఫీసుల చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్నారు. పంచాయతీలకు వచ్చే ఆదాయ మార్గాలన్నీ గత ప్రభుత్వం క్లోజ్ చేసింది. గ్రామాల్లోని గ్రానైట్, ఇసుక క్వారీలు, క్రషర్ల ద్వారా గతంలో పంచాయతీలకు వచ్చిన 25 శాతం సీనరేజీ నిధులను ఆపేసింది. రిజిస్ట్రేషన్ల శాఖ నుంచి పంచాయతీలకు వచ్చే 'ట్రాన్స్ఫర్ డ్యూటీ'ని ఎత్తివేస్తూ జీవో జారీ చేసింది. ఇక పంచాయతీలకు మాత్రమే దక్కాల్సిన ఉపాధి హామీ నిధులను దారి మళ్లించింది. దీనికి తోడు గ్రామాల్లో చెత్త ఎత్తడానికి, మొక్కలకు నీళ్లు పోయడానికి రూ.5 లక్షలు పెట్టి కొత్త ట్రాక్టర్, రూ.1.88 లక్షలు పెట్టి ట్రాక్టర్ ట్రాలీ, రూ.1.83 లక్షలు పెట్టి ట్యాంకర్ను నాటి సర్పంచుల చేత అప్పటి ప్రభుత్వం కొనిపించింది. వాటి నిర్వహణకు సైతం సర్పంచ్లు అష్టకష్టాలు పడ్డారుగత ప్రభుత్వం పదేండ్లలో స్థానిక సంస్థలకు రూ.10,170 కోట్ల స్టేట్ ఫైనాన్స్ కమిషన్ నిధులు కేటాయించింది. కానీ, అందులో కేవలం రూ. 5,988 కోట్లు విడుదల చేసి, మిగిలిన రూ. 4,182 కోట్లు దారి మళ్లించింది. ఇలా 42 శాతం నిధులు ఇవ్వకుండా పక్కదారి పట్టించడంతో పంచాయతీలు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో పడ్డాయి.ఎన్నికల్లో ప్రజా సేవ చేయాలనే ఉత్సాహంతో పోటీ చేసి సర్పంచ్గా గెలుపొందా. సర్కార్ చెప్పిందని సొంత డబ్బులతో అభివృద్ధి పనులు చేసిన. కరోనా టైంలో ప్రాణాలు కూడా లెక్క చేయకుండా పనిచేశా. చేసిన పనులకు సంబంధించి నాకు ప్రభుత్వం నుంచి ఇంకా రూ. 60 లక్షలు రావాలి. చాలామంది సర్పంచ్ లు ఆస్తులు అమ్మి, భార్య పుస్తెలు తాకట్టు పెట్టి మరీ పనులు చేశారు. బిల్లులు రాక కొందరు సూసైడ్ చేసుకున్నారు. మళ్లా ఎన్నికలంటేనే వణుకుపుడుతున్నది. ప్రచారానికి కూడా మా దగ్గర పైసల్లేవ్. మేమే కాదు, ఎవరు కూడా పోటీకి ఇంట్రెస్ట్ చూపడం లేదు.

# సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యను తీర్చాల్సిందే..

**మెదక్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా పర్యటన సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగులను నిర్బంధించడం పట్ల మాజీ మంత్రి హరీష్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. ఎన్నికల సమయంలో తమకు ఇచ్చిన హామిని రేవంత్ రెడ్డి నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ మెదక్ పట్టణంలో శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను పోలీసుస్టేషన్ తరలించి, నిర్బంధించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల టెంట్ల ముందు నుంచే వెళ్తున్న ముఖ్యమంత్రి.. టెంట్లు పీకేయడం కాదు, వారి సమస్యకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. 15 రోజులుగా ఆందోళన చేస్తున్న వారి ఆవేదన అర్థం చేసుకోవాలన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే చాయ్ తాగినంత సేపట్లో సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలు తీరుస్తామని, వారి ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చి, ఏడాది గడిచినా ఉలుకు లేదు, పలుకు లేదు అంటూ విమర్శలు



గుప్పించారు. అన్ని వర్గాలను మోసం చేస్తున్న విధంగానే సమగ్ర శిక్ష ఉద్యోగులను కూడా కాంగ్రెస్ పార్టీ నమ్మించి మోసం చేశారన్నారు. ఇప్పుడు రోడ్డెక్కి నిలదీస్తే అక్రమ నిర్బంధాలకు గురిచేస్తున్నారని... ఇది హేయమైన చర్య అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్బంధించిన సమగ్ర శిక్ష ఉద్యోగులను తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో చెప్పినట్లుగా రెగ్యులరైజేషన్ సహా ఇతర హామీలను నిలబెట్టుకోవాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని మాజీ మంత్రి హరీష్ రావు పోస్టు చేశారు.

**క్రిస్మస్ వేడుకల్లో...**

కాగా.. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా సిద్దిపేట జిల్లా సీఎస్ఐ చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో మాజీ మంత్రి పాల్గొన్నారు. కులం ఏదైనా, మతం ఏదైనా, దేశం ఏదైనా అందరూ సమానులే అని అన్నారు. తోటివారిని ప్రేమించి, వారికి సహాయం చేయడంతోనే జన్మధన్యమవుతుందని ఏసు బోధనల సారాంశమని తెలిపారు. డిసెంబర్ మాసం వచ్చిందంటేనే ఏసుక్రీస్తు పుట్టిన నెల కావడంతో ఎనలేని ఉత్సాహం అందరిలో కనబడుతుందన్నారు. ఈ క్రిస్మస్ అందరికీ కూడా శాంతి, సౌభ్రాతృత్వం, సహనం, క్షమాగుణం, ఎదుటి వారి పట్ల జాలి, దయ కలిగి ఉండాలని కోరుకుంటున్నాట్లు తెలిపారు. ప్రపంచంలోనే అతి ఎక్కువ మంది జరుపుకునే పండుగ క్రిస్మస్ అని హరీష్ రావు తెలిపారు.

# అన్నిమతాలకు ప్రాధాన్యత పెంచిన ఘనత కేసీఆర్‌దే

**సూర్యాపేట :** యేసుక్రీస్తు బోధనలు అందరికీ ఆదర్శనీయమని.. అందరి ప్రార్థనలు ఫలించి ప్రశాంతంగా జీవించాలని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించు కొని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని నిర్మల మాతా చర్చ్, సిల్వి సిలోయం చర్చ్, గ్రేస్ చర్చ్, మన్నా చర్చ్, సెయింట్ బాప్టిస్ట్ చర్చిలలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసి క్రిస్మస్ శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ.. అన్ని మతాల ప్రధాన పండగలను అధికారికంగా నిర్వహిస్తూ వాటి ప్రాధాన్యత పెంచిన ఘనత కేసీఆర్‌దే అని స్పష్టం చేశారు. గత పదేండ్లుగా ఆయా మతాల ప్రధాన పండుగలను అధికారికంగా నిర్వహించుకుంటూ మరింత ఐక్యతను పెంచుకున్నామన్నారు. క్రిస్మస్, రంజాన్, దసరా పండుగలకు ప్రత్యేక విందులు,



దుస్తులు, సామాగ్రిని పంచుతూ గంగా, జమున, తహజీబ్‌లకు నిలయంగా తెలంగాణ సమాజాన్ని తయారు చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. అన్ని మతాల ఆశీర్వాదాలు ప్రజలందరిపై ఉండి తెలంగాణ సమాజం మరింత అభివృద్ధి పథంలో నడవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ వేడుకల్లో మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమల్ల అన్నపూర్ణ, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ గోపగాని వెంకట్ నారాయణ గౌడ్, నాయకులు నంద్యాల దయాకర్ రెడ్డి, ఉప్పల ఆనంద్, మారుపెద్ది శ్రీనివాస్ గౌడ్, నెమ్మది భిక్షం, జీడీ భిక్షం, తూడి నరసింహారావు, పూర్ణ శశికాంత్, తాహెర్ పాషా, బత్తుల జానీ, గండూరి కృపాకర్‌లతో పాటు ఆయా చర్చిల పాస్టర్లు, ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మైనార్టీ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తమది పేదల ప్రభుత్వం

-మొదటిపేజీ తరువాయి

ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకంలో దళితులు, గిరిజనులకు మేలు జరుగుతోందన్నారు. మెదక్ జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. పంట బోనస్ కూడా కర్షకులకు మా ప్రభుత్వం ఇస్తోందన్నారు. 21 వేల కోట్లు రుణమాఫీ చేసి పేద రైతులకు భరోసా ఇచ్చామన్నారు. మా ప్రభుత్వం పది కాలాల పాటు వర్ధిల్లాలని అన్నారు. మెదక్ జిల్లా అభివృద్ధి విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని సీఎం తెలిపారు.ఏ అవసరం ఉన్న మంత్రులు దామోదర, కొండా సురే ఖ,దృష్టికి తీసుక రావాలని కోరారు. అందరికి మరోసారి హ్యాపీ క్రిస్మస్ అని సీఎం తెలిపారు. క్రిస్మస్ వేడుకల్లో సీఎం రేవంత్‌తో పాటు మంత్రులు పొంగులేటి, దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ పాల్గొన్నారు.

వనదుర్గామాత ఆలయంలో...

కాగా.. మెదక్ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుగా పాపన్నపేట మండలంలోని ఏడుపాయల వనదుర్గామాత అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో సీఎం ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి పట్టువస్త్రాలను సమర్పించారు. సీఎం వెంట మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎంపీ రఘునందన్ రావు తదితరులు వన దుర్గాదేవిని దర్శించుకున్నారు. ఈరోజు ఉదయం బేగంపేట విమానాశ్రయం నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో మెదక్ చేరుకున్న సీఎం రేవంత్.. అక్కడ ఏడుపాయల వనదుర్గా భవాని ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మెదక్ చర్చికి చేరుకున్నారు. అక్కడ చర్చి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సీఎం రేవంత్ రెడ్డి.. ఆపై అక్కడ నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు.

## అంబేద్కర్ బతికినన్ని రోజులు ఆయన్ను కాంగ్రెస్ అవమానించింది



-మొదటిపేజీ తరువాయి

అంబేద్కర్‌తో నెహ్రూ రాజీనామా చేయించారని పేర్కొన్నారు. 1954 నుంచి 88 వరకు నెహ్రూ, ఇందిరాగాంధీ సహా 21 మందికి కాంగ్రెస్ భారతరత్న ఇచ్చిందని.. కానీ అంబేద్కర్‌ను ఎందుకు విస్మరించిందో సమాధానం చెప్పాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. పార్లమెంటు సెంట్రల్ హాల్‌లో అంబేద్కర్ ఫొటో కూడా ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. అంబేద్కర్ ఆశయాలను అమలు చేస్తున్న పార్టీ బీజేపీ అని కిషన్ రెడ్డి తెలిపారు. అబద్ధాలతో ముందుకు వెళ్తున్న పార్టీ కాంగ్రెస్ అని విమర్శించారు. దేశ ప్రజల స్ఫూర్తి ప్రదాత వాజ్‌పేయీ అని.. భారత దేశ వైభవాన్ని, నైతిక విలువలకు ప్రపంచానికి చాటి చెప్పారని అన్నారు. ఆయన ఎప్పుడూ పదవులకు ఆశపడకుండా నిస్వార్థంగా పనిచేశారని చెప్పారు. ఒక్క ఓటుతో అధికారం కోల్పోయినా ప్రజా తీర్పు కోరి మళ్లీ అధికారంలోకి వచ్చారని గుర్తుచేశారు. మోదీ ప్రభుత్వం వాజ్‌పేయీ ఆశయాలను తూచా తప్పకుండా అమలు చేస్తుందని చెప్పారు. కుటుంబ రాజకీయాలకు కాంగ్రెస్ తీసుకొచ్చిందని మండిపడ్డారు. ఇంటింటికీ వెళ్లి కాంగ్రెస్ నిజస్వరూపాన్ని ప్రజలకు తెలియజేయాలని కార్యకర్తలకు కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు

## మహిళలను నమ్మించి మోసం చేసిన రేవంత్ రెడ్డి సర్కార్



**హైదరాబాద్ :** రేవంత్ రెడ్డి సర్కార్ మహిళలను నమ్మించి మోసం చేసిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పాలనలో క్రిస్మస్ గిఫ్ట్, రంజాన్ తోఫా, బతుకమ్మ చీరల పంపిణీ ఎగిరిపోయాయని ఆమె ఎద్దేవా చేశారు. మెదక్ చర్చిని సందర్శించిన అనంతరం కవిత మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు. మహిళలకు నెలకు రూ. 2500 ఇస్తామని సీఎం ప్రకటిస్తారని మహిళలకు ఆశించారు. కళ్యాణ లక్ష్మీతో పాటు తులం బంగారం ఇస్తామని ప్రకటన చేస్తారని ఊహించారు. కానీ ప్రభుత్వం ఎటువంటి ఆలోచన చేయడం లేదు. రాష్ట్రంలోని ఒక్కో ఆడబిడ్డకు ప్రభుత్వం రూ. 30 వేలు బాకీ పడింది. 18 ఏళ్లు నిండిన ఆడపిల్లలకు స్కూటీ ఇవ్వలేదు. తక్షణమే స్కూటీల పంపిణీ కార్యక్రమాన్ని మొదలుపెట్టాలని కవిత డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 40 శాతం నేరాలు పెరిగాయి. నేరాల పెరుగుదల.. ప్రభుత్వం మహిళల పట్ల చూపిస్తున్న నిర్లక్ష్యానికి నిదర్శనం. మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేసే సోయి ప్రభుత్వానికి లేదు. మహిళలు చూస్తూ ఊరుకోబోరు.. కచ్చితంగా ప్రశ్నిస్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బంధును ఎగ్గొట్టింది. తక్షణమే రైతు భరోసా పథకాన్ని అమలు చేయాలి. రైతు భరోసా కింద అర్హులను తగ్గించే ప్రయత్నం చేయవద్దు. కేంద్ర ప్రభుత్వపు నిబంధలను అమలు చేస్తే 30 శాతం రైతులకు కూడా రైతు భరోసా రాదని కవిత పేర్కొన్నారు. మొక్కజొన్నలు, కందులు, సోయాబీన్, పత్తి వంటి పంటలను మద్ధతు ధరను పెంచుతామని ఇచ్చిన హామీ ఏమైంది..? ఏడాది కాలంగా ఏ ఒక్క పంటకు మద్ధతు ధర ఇవ్వడం లేదు. చక్కెర ఫ్యాక్టరీలను ఎప్పుడు ఓపెన్ చేస్తారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా రేషన్ కార్డులు ఇవ్వలేదు. ఇంట్లో ఎంత మంది ఉంటే అంత మందికి రేషన్ బియ్యం పంపిణీ చేయాల్సిందే.

తక్షణమే రేషన్ కార్డులు మంజూరు చేయాలని కవిత డిమాండ్ చేశారు.

తెలంగాణకు తలమానికం మెదక్ చర్చి. బీఆర్ఎస్ పార్టీకి, కేసీఆర్‌కు క్రైస్తవులకు పేగుబంధం ఉంది. తెలంగాణ కోసం ప్రార్థన చేయని చర్చి లేదు. మత సహనానికి నిదర్శనం మెదక్. మెదక్ జిల్లాను కేసీఆర్ ఎంతో అభివృద్ధి చేశారు. కేసీఆర్ గోదావరి జలాలతో సింగూరును నింపారు. మెదక్‌కు నీళ్లు వచ్చే కాళేశ్వరం ప్యాకేజీ 19 పనులను ప్రభుత్వం నిలిపివేడయం దారుణం. కేసీఆర్‌పై కోపాన్ని మెదక్ ప్రజలపై తీర్చుకుంటే ఏమొస్తుంది..? కాళేశ్వరం ప్యాకేజీ 19 పనులను కొనసాగించాలి అని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు.

# రాయికోడ్ క్రిస్మస్ వేడుకలకు హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**ఆందోల్, డిసెంబర్ 25 (సూర్య రేఖ)** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల కేంద్రంలో మెథడిస్ట్ చర్చ్ కు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ, సైన్సు అండ్ టెక్నాలజీ మంత్రి దామోదర్ రాజనర్సింహ పంపించిన కేక్ ను పాస్టర్ జార్జి అబ్రహంతో కలిసి కాలనీ వాసులు కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుని సంబరాలు జరుపుకున్నారు. ఈ వేడుకల్లో భాగంగా కాంగ్రెస్ నాయకులు,మాజీ మార్కెట్ కమిటీ మొదటి చైర్మన్ మాజీ ఎంపిటిసి,తాజా మాజీ సర్పంచ్ కేదారినాథ్, మాజీ మార్కెట్ చైర్మన్ యేసయ్య, నాయకులు సతీష్ కులకర్ణి,శివకుమార్,డాక్టర్ వెంకటేశం,మాజీ తాజా ఉపసర్పంచ్ రామకృష్ణ, తాజా వార్డు మెంబర్ ఆశం గారీ మనయ్యలు పాల్గొని కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. అనంతరం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఫోన్ ద్వారా కాలనీ వాసులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

# కళ్యాణ్ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**రైతులు పండించిన ప్రతి గింజను కటింగ్ లేకుండా కొనుగోలు చెపించే బాధ్యత మీ రాజన్నది..**

**సన్న వడ్లకు ? 500 /- రూపాయల బోనస్...**

**ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్**



**రామగుండం :** అంతార్గం మండలం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం రోజున వివిధ గ్రామాలకు చెందిన 9 మంది కళ్యాణ లక్ష్మి మరియు షాది ముభారఖ్ లబ్ధిదారులకు రూ. 9లక్షల 10,44 విలువ గల చెక్కులను స్థానిక నాయకులతో మరియు అధికారులతో కలిసి పంపిణీ చేసిన పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ ఠాగూర్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ఠాగూర్ మాట్లాడు తూ... కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పాలకుర్తి మండలం సంబంధించి 2వ సారి కల్యాణ లక్ష్మి ఁ షాది ముబారక్ చెక్కులను పంపిణి చేయడం జరుగుతుందని అలాగే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి గా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే 6 గ్యారంటీలను దశల వారిగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్,ఆరోగ్య శ్రీ 10 లక్షలు, 500/- గ్యాస్, ఇవ్వడం జరుగుతుంది బిఆర్ఎస్ నాయకులు రైతు రుణమాఫీ జరగలేదని, రైతుబంధు ఇవ్వలేదని కేటీఆర్ పిలుపు ఇవ్వడంతో, ఆయన తాబేదారులు అక్కడక్కడ ధర్నాలు చేశారని అన్నారు. ధర్నాలు చేసే "ముందు ఒక్కసారి ఆలోచించాలని, గత పది సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం రెండుసార్లు రైతు రుణమాఫీ చేస్తామని, మోసం చేసిన విషయాన్ని గుర్తు చేసుకోవాల న్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన పది నెలల కాలంలోనే 70 శాతం పైగా రైతులకు రుణమాఫీ చేశామని తెలిపారు. గతంలో వారి ప్రభుత్వ హయంలో రైస్ మిల్లర్లతో కుమ్మక్కై క్వింటాలకు 10 నుండి 20 కిలోల వడ్ల కటింగ్ చేసిన బిఆర్ఎస్ నాయకులు ఏ ముఖం పెట్టుకొని రైతుల గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చి, మోసం చేసి, పారిపోయే పార్టీ కాదని, ఇచ్చిన మాట ప్రకారం రైతులందరికీ రుణమాఫీ చేస్తామని, రైతు భరోసాను అందిస్తామని, సన్న వడ్లకు ఈ సీజన్ నుండే ? 500 రూపాయల బోనస్ చెల్లిస్తామని స్పష్టం చేశారు. బిఆం ్ఎస్ పార్టీ అంటేనే అబద్ధాల పార్టీ అని అన్నారు. అనంతరం లబ్ధిదారులకు భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు ఆంతర్గం మండల తహసీల్దార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# కమాన్ పూర్ గ్రామ పంచాయతీని నగర పంచాయతీగా ఏర్పాటు చేయాలి




**కమాన్ పూర్ :** కమాన్ పూర్ గ్రామ పంచాయతీని నగర పంచాయతీగా ఏర్పాటు చేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. కమాన్ పూర్ ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బీజేపీ నాయకులు మాట్లాడారు. చిన్న గ్రామ పంచాయతీలు నిధుల కొరతతో కొట్టుమిట్టాడు తున్నాయని ఆరోపించారు. కమాన్ పూర్ గ్రామ పంచాయతీ నుండి ఇప్పటికే సిద్దిపల్లె, శాలపల్లె, బుర్రకాయల పల్లెలతో సిద్దిపల్లె గ్రామ పంచాయతీ ఏర్పాటు చేసి కమాన్ పూర్ గ్రామ పంచాయతీ విస్తీర్ణాన్ని కుదించడం జరిగిందన్నారు. మళ్ళీ మరోమారు కిష్టంపల్లె, బాపూజీ నగర్, పిల్లిపల్లె లతో కలిపి కిష్టంపల్లె నూతన గ్రామ పంచాయతీ ఏర్పాటుకు కుట్ర జరుగుతుందని ఆరోపించారు. దీంతో కమాన్ పూర్ గ్రామపంచాయతీ విస్తీర్ణం కుదించకపోతుం దని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కమాన్ పూర్ గ్రామపంచాయతీ విస్తీర్ణం పెరిగే అవకాశాలు సన్నగిల్లే అవకాశాలున్నా యన్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా కమాన్ పూర్ గ్రామపంచాయతీ నుంచి మరో నూతన గ్రామపం చాయతీ విభజన జరగకుండా ప్రయత్నించాలని సూచించా రు. ప్రజాభిప్రాయ సేకరణ లేకుండానే పంచాయతీల విభజన ఎలా చేస్తారని ప్రశ్నించారు. అలాంటి నిర్ణయం వెలువడితే బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రభుత్వం పునరాలోచన చేసి గతంలో ఏర్పాటు చేసిన సిద్దిపల్లె గ్రామ పంచాయతీని కమాన్ పూర్ గ్రామ పంచాయతీలో విలీనం చేయాలని, అలాగే మరో కొత్త గ్రామ పంచాయతీగా కిష్టంపల్లె ఏర్పాటును విరామించుకోవా లని కోరారు. కమాన్ పూర్ గ్రామ పంచాయతీని నగర పంచాయతీగా ఏర్పాటు చేసే విధంగా పోరాటం చేసేందుకు రాజకీయాలకు అతీతంగా అన్ని రాజకీయ పార్టీలు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఎవరు వచ్చిన రాకపోయినా బీజేపీ ఆధ్వర్యంలో కమాన్ పూర్ నగర పంచాయతీ ఏర్పాటు కోసం ఉద్యమిస్తామని వెల్లడించారు. ఈ విలేకర్ల సమావేశం లో బీజేపీ మండల అధ్యక్షులు జంగపెల్లి అజయ్, సీనియర్ నాయకులు మట్ట శంకర్, మచ్చగిరి రాము, మల్లారపు అరుణ్ కుమార్, కొయ్యడ సతీష్ యాదవ్, వడ్ల కొండ తిరుపతి, జంగపెల్లి సారయ్య,కొమ్ము శ్రీనివాస్, గోపు పర్వతాలు, గట్టు శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## ఘనంగా అటల్ బిహార్ వాజపేయి శత జయంతి



**దేవనకొండ :** దేవనకొండ మండల కేంద్రంలో స్థానిక పంచాయతీ కార్యాలయం ఆవరణంలో మాజీ ప్రధానమంత్రి శ్రీ అటల్ బిహార్ వాజపేయి గారి శతజయంతి వేడుకలు స్థానిక పంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రామ సర్పంచ్ మరియు కూటమి నాయకుల ఆధ్వర్యంలో మాజీ ప్రధాన మంత్రి భారతరత్న గ్రహీత అటల్ బిహార్ వాజపేయి గారి శతజయంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాజీ ప్రధానోపాధ్యాయులు ఏ ఉచ్చురప్ప, టిడిపి మాజీ ఎంపీటీసీ ఆకుల వీరేషు ,బిజెపి మండల అధ్యక్షుడు బోడ రవికుమార్ ,మాజీ సైనికులు రామాంజనేయులు, , మాజీ ప్రధానమంత్రిని స్మరించు కుంటూ మాజీ ప్రధానమంత్రి అణు పరీక్షలు 1974 లో తొలిసారిగా అణుపరీక్ష జరిపిన విధానం గురించి భారతదేశం , లాహోర్ ఒప్పందం, కార్గిల్ యుద్ధము లో బాగంగా అధీనరేఖ దాటి పాకిస్తాన్ ఆక్రమించుకున్న ప్రదేశాలను భారత సైన్యం, భారత వాయుసేన సహకారంతో తిరిగి స్వాధీనపరుచుకుంది అలాగే జాతీయ రహదార్ల ప్రాజెక్టు, విదేశీ విధానం, ఆర్థిక సంస్కరణలు వంటి వాటిపై వివరించడం జరిగింది. అటల్ బిహారీ వాజపేయి శత జయంతి కార్యక్రమంలో మండల కూటమి నాయకులు , వార్డు మెంబర్స్ మరియు స్థానిక ప్రజలు పాల్గొని ఆయనకు నివాళులు అర్పించడం జరిగినది.

## రాయికోడులో కన్నుల పండుగగా క్రిస్మస్ సంబరాలు



**ఆందోల్,డిసెంబర్25(సూర్య రేఖ)**సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల కేంద్రంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అలాగే ఎమ్మార్పీఎస్ రాయకోడ్ మండల అధ్యక్షులు, జంగి గ్రామానికి చెందిన శ్రీకాంత్ జన్మదిన వేడుకలను ఘనంగా చేపట్టారు. అందులో భాగంగా రాయికోడ్ క్రైస్తవ సోదరులు,పెద్దలు చర్చిలో ప్రార్థన నిర్వహించి కేక్ ను కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ మాట్లాడుతూ. రాయకోడు గ్రామ క్రైస్తవ సోదరులకు,పెద్దలకు మండలంలోని అన్ని గ్రామాల క్రైస్తవులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. క్రైస్తవ సోదరుల కోసం ఎల్లవేళలా పని చేస్తానని,ఏ ఒక్క సమస్య ఉన్న తనకు తోచిన సహాయం చేస్తానని శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయికోడ్ క్రైస్తవ సోదరులు,సోదరీమణులు,పాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు

**– ఉత్సవాల్లో తాజా మాజీ సర్పంచ్ స్వర్ణలత భాగ్యరాజ్**



**కొల్చారం,డిసెంబర్25(సూర్య రేఖ)**మెదక్ జిల్లా ప్రజలకు,చేగుంట మండలంలో క్రిస్టమస్ పండుగను పురస్కరించుకొని వారికి చేగుంట మండలం చందాయిపేట గ్రామ తాజా మాజీ సర్పంచ్ స్వర్ణలత భాగ్యరాజ్ క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ..యేసుక్రీస్తు జన్మదినమైన క్రిస్మస్ పర్వదినాన్ని ప్రజ లంతా సుఖ సంతోషాలతో జరుపుకోవాలని అన్నారు. క్రీస్తు బోధనలు ఆచరణీయమని కరుణ, ప్రేమ, సహనం,దయ,త్యాగం,ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి మహోన్న తమైన సందేశాలు అందించారు. యేసుక్రీస్తు ఆయనతో నడిచే విధంగా ఉండాలని, మానవాళిని సత్యం మార్గం జీవం అనే మార్గ నిర్దేశం చేశారని మాజీ సర్పంచ్ స్వర్ణలత భాగ్యరాజ్ అన్నారు.

## ఈ నెల 27వ తేదీన అయ్యప్ప స్వామి సేవాసమితి ఆధ్వర్యంలో మహా పడిపూ



**రాజేంద్రనగర్,డిసెంబర్25** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని కాటేదాన్ మణికంఠ హిల్స్ టీఎన్జీవోస్ కాలనీలో అయ్యప్ప స్వామి సేవాసమితి ఆధ్వర్యంలో మహా పడిపూజను ఈ నెల 27 వ తేదీన నిర్వహించనున్నట్లు నిర్వాహకులు వివరించారు. శుక్రవారం అయ్యప్ప స్వామి మహా పడిపూజను కనుల పండుగగా నిర్వహించనున్నట్లు వివరించారు. అందులో భాగంగా ఉదయం 5.30 గంటలకు గణపతి హెూమం 7 గంటలకు అయ్యప్ప స్వామి అభిషేకాలు,సాయంత్రం 6 గంటలకు పడిపూజ,రాత్రి 8.45 గంటలకు పరిహారతి,రాత్రి 9 గంటలకు పుష్పాభిషేకం,బస్మాభిషేకం చేయడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమానికి అయ్యప్ప స్వామి మాలదారులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహా పడిపూజను విజయవంతం చేయాలని కోరారు.

## హస్నాబాద్ గ్రామంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**ఆందోల్,డిసెంబర్25(సూర్య రేఖ)** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల పరిధిలోని హస్నాబాద్ మెథడిస్ట్ చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో భాగంగా పాస్టర్ తో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి క్రైస్తవ మత పెద్దలతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరైన తాజా మాజీ సర్పంచ్ హనుమంతు ముదిరాజ్ కేకు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ సర్పంచ్ హన్మంత్ కు క్రైస్తవ మత పెద్దలు, యువకులు, సోదర,సోదరిమణులు ఘనంగా సన్మానించారు. ఆ యేసు ప్రభు ఎల్లవేళలా వారి కుటుంబానికి ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు చల్లగా చూడాలని ఆశీర్వదించారు. అనంతరం తాజా మాజీ సర్పంచ్ మాజీ సర్పంచ్ హనుమంత్ కాలనీ వాసులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

# వాజ్‌పేయీ నేటి రాజకీయాలకు ఆదర్శనీయుడు





**దేశ అభివృద్ధిలో వాజ్‌పేయీ పాత్ర చిరస్మరణీయం..**
**నైతిక విలువలతో రాజకీయాలు నడిపిన గొప్ప వ్యక్తి వాజ్ పేయీ..**
**వాజ్‌పేయీ జయంతిలో రాజేంద్రనగర్ బీజేపీ ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి**




**రాజేంద్రనగర్,డిసెంబర్25** భారతరత్న మాజీ ప్రధాని దివంగత అటల్ బిహారీ వాజ్‌పేయీ నేటి రాజకీయాలకు స్ఫూర్తి దాయకుడని రాజేంద్రనగర్ నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.దేశ అభివృద్ధిలో అటల్ బిహారీ వాజ్‌పేయీ పాత్ర ఎంతో కీలకమైందని ఆయన వ్యాఖ్యానించారు.బుధవారం వాజపేయి 100 వ జయంతిని పురస్కరించుకొని రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని కాటేదాన్ బిజెపి పార్టీ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వాజ్‌పేయీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఆయన దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... మాతృభూమికి తన జీవితాన్ని అంకితం చేసి అభివృద్ధికి బాటలు వేసిన మహనీయుడు వాజ్‌పేయీ అని గుర్తు చేశారు.ప్రపంచానికి భారత శక్తి యుక్తులను చాటిన మహనీయుడని తోకల శ్రీనివాస్ రెడ్డి కొనియాడారు.నైతిక విలువలతో రాజకీయాలు నడిపిన గొప్ప వ్యక్తి వాజ్ పేయీ అని కొనియాడారు.వాజ్ పేయీ శతజయంతి వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆయన వెల్లడించారు. రాజకీయ నాయకులకు, యువకులకు వాజ్ పేయీ జీవితం ఎంతో ఆదర్శమని తోకల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.భారత రాజకీయాలకు దిశానిర్దేశం చేసిన మహనీయుడు, రాజనీతిజ్ఞుడు అటల్ బిహారి వాజ్‌పేయి స్ఫూర్తిని కొనసాగిద్దామని తోకల శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. సుపరిపాలనకు పెద్దపీట వేస్తూ రాజకీయాల్లో అజాతశత్రువుగా ఎంతో మందికి స్ఫూర్తిగా ఆయన నిలిచారని గుర్తు చేశారు. వాజ్పేయి నేటి యువతకు ఆదర్శనీయుడని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి శ్రమించాలని తోకల శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బుచ్చిరెడ్డి,లిక్కి వెంకటేశ్వర్ రెడ్డి,వెంకటరమణ గుప్తా,నవారు మురలీధర్ రెడ్డి,తలారి చిన్న,ఎన్.జగన్,వల్లూరి శ్రీనివాస్, ఎల్.వి.రెడ్డి,ఎన్ను శంకర్ రెడ్డి,మోహన్, అనిల్ రెడ్డి, పి.నందు,చందునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు





**నిజాంపేట,డిసెంబర్25(సూర్యరేఖ)** మండల వ్యాప్తంగా బుధవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ మేరకు నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ గ్రామంలోని గ్లోరీ పెంట గోస్టల్ చర్చ్ పాస్టర్ రాజు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుక సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...క్రైస్తవ బంధువుల మధ్య క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నామని,గత 20 సంవత్సరాల నుండి క్రైస్తవ భక్తి కార్యక్రమాలను గ్రామంలో నిర్వహిస్తున్నామని తెలిపారు.అలాగే గ్రామంలోని వితంతులకు వస్త్రాలు పంపిణీ చేశామన్నారు. అలాగే క్రైస్తవ దినమును గుర్తించి మెదక్ సిఎస్ఐ చర్చికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రూ.30 కోట్లు మంజూరు చేయడంపై హర్షం వ్యక్తపరుస్తూ మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుకు నియోజకవర్గ ప్రజలపై ప్రభువు దీవెన ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో సంఘ కాపరి రాజు, కమిటీ సభ్యులు నవీన్,మైకేల్, తిరుమల్, క్రైస్తవ బంధువులు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# కుల వర్గ జమిలి పోరాటాలతోనే బహుజనులకు రాజ్యాధికారం

**మను స్మృతి ప్రతులు దహనం చేసిన సీపియూఎస్ఐ పార్టీ,ప్రజా సంఘాలు..**

**హైదరాబాద్,డిసెంబర్25(సూర్యరేఖ)** జిల్లాలోని నర్సంపేట రోడ్,చింతల్ బ్రిడ్జి,తెలంగాణ జంక్షన్లో ఇండియా సంయుక్త రాష్ట్రాల కమ్యూనిస్టు పార్టీ (సీపియూఎస్ఐ) దళిత బహుజన శ్రామిక విముక్తి (డీబీఎస్వి)26వ ఆవిర్భావ దినోత్సవంను ఆ పార్టీ నాయకులు జన్ను అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వరంగల్ జిల్లా కార్యదర్శి గడ్డం శరత్ పార్టీ జెండా ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ...ఈ దేశంలో వేలాది సంవత్సరాలుగా వేళ్ళూనుకొని ఉన్న కుల వర్గ వ్యవస్థ అంతం కావాలంటే కుల వర్గ జమిలి పోరాటాలే శరణ్యం అన్నారు. సిపియూఎస్ఐ హన్మకొండ జిల్లా కార్యదర్శి దామెర మొగిలి హాజరై మాట్లాడుతూ...బహుజనులకు రాజ్యాధికారం సిద్ధించాలి అంటే మనువాద బ్రాహ్మణిజం నశించాలి అన్నారు. బీడీఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ మనుబోతుల మల్లేష్ మాట్లాడుతూ...మారోజు వీరన్న సుమారు 40 సంవత్సరాల క్రితమే దేశంలో కులాలు కొన సాగినంత కాలం వర్గాల పోరు కొనసాగుతుందని గ్రహించి,కులాలు అంతం కానంత కాలం సమసమాజ స్థాపన కూడా సాధ్యం కాదని గ్రహించి,కుల వర్గ జమిలి పోరాటాల ద్వారానే బహుజనులకు రాజ్యాధికారం సాధ్యం అని వీరన్న సీపియూఎస్ఐ పార్టీని ఆనాడే స్థాపించారని అన్నారు.అంబేద్కర్ మను స్మృతిని దహనం చేసిన రోజు సందర్భంగానే మారోజు వీరన్న పార్టీ స్థాపించారని అన్నారు.పార్టీ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మను ధర్మ శాస్త్ర ప్రతులను దహనం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో దళిత బహుజన కూలీ రైతు సమాఖ్య ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి పిట్టల రాజమొగిలి,తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర కన్వీనర్ సోమ రామ్మూర్తి,ప్రముఖ కవి గాయకుడు లింగాల ఇమ్మానియల్,ముదిరాజ్ కళా మండలి రాష్ట్ర అధ్యక్షులు బుల్లెట్ వెంకన్న,అరుణోదయ రాష్ట్ర నాయకులు నేతి లలిత,గడ్డం సరిత,కవి కళాకారుల స్మారక కమిటీ రాష్ట్ర నాయకులు సూదమల్ల అశోక్,పూలే సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కేదల ప్రసాద్, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర నాయకులు నలిగంటి చంద్రమౌళి,బహుజన లెఫ్ట్ ఫ్రంట్ వరంగల్ ఇన్చార్జి ఐతం నగేష్,రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు చాపర్తి కుమార్ గాడ్గే,ఇంగ్లి రాజు తదితరులు పాల్గొన్నారు.



## నూతన గృహప్రవేశానికి హాజరైన ప్రముఖులు..





**నిజాంపేట,డిసెంబర్25(సూర్యరేఖ)** మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ కొమ్మట సత్యనారాయణ నూతన గృహప్రవేశం సందర్భంగా మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు,అలాగే బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నియోజకవర్గ ఇన్చార్జి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో చెరుకు శ్రీనివాస్ రెడ్డి,సుప్రభాత రావు,రమేష్ రెడ్డి, ముత్యం రెడ్డి,మండల అధ్యక్షుడు మారుతి,యూత్ అధ్యక్షుడు రామచందర్ నాయక్,వెల్దుర్తి శ్రీకాంత్ గౌడ్, అబ్బారెడ్డి, వై.వెంకటేశం, రాజునాయక్, రాజేందర్ గౌడ్,కొమ్మాట,సుధాకర్,తదితరులు పాల్గొన్నారు.

## వధువివాహానికి పుస్తే మట్టెలను అందించిన కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు లౌడ్యా రామచందర్ నాయక్



**నిజాంపేట,డిసెంబర్25 (సూర్యరేఖ)** మండల పరిధిలోని ఖాసిం పూర్ తాండ గ్రామానికి చెందిన ధరావత్ అనిత విట్టల్,ల కుమార్తె మమత వివాహానికి బుధవారం గ్రామస్తుడు నిజాంపేట మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు లౌడ్యా రామచందర్ నాయక్ చేతుల మీదుగా వధువు కుటుంబ సభ్యులకు పుస్తే మట్టేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బాల్ సింగ్ నాయక్,మైపాల్,రాజు, భాస్కర్,శ్రీకాంత్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను అండగా నిలిచిన డాక్టర్ మోహన్ నాయక్..



**నిజాంపేట,డిసెంబర్25(సూర్యరేఖ)** మండల కేంద్రానికి చెందిన బండారి లక్ష్మి నర్సింలు, ల కుమార్తె సౌజన్య వివాహానికి బుధవారం ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ మోహన్ నాయక్ పుస్తె మట్టెలను అందజేశారు.ఆలాగే జడ్చెరువు తండాకు చెందిన శత్రు నాయక్ కు రోడ్డు ప్రమాదంలో కాలు చేతులు విరిగిపోయడం జరిగింది.ఇట్టి విషయాన్ని తెలుసుకున్న మోహన్ నాయక్ రూ.5 వేలు నెలకు సరిపడే నిత్యావసర సరుకులు 25 కిలోల బియ్యాన్ని అందించారు.అనంతరం నగరం తండా గ్రామానికి చెందిన గన్యా నాయక్ అనారోగ్యంతో మరణించగా మృతుని కుటుంబానికి రూ.5 వేలను అందించారు. ఈ కార్యక్రమంలోరామావత్ రాజు, బాబు, రాజు,రాము,కిషన్,మహేందర్,బాలాజీ, సురేష్,మారాజ్,బాల్య,తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ చర్చిలో ఘనంగా శాతాబ్ది క్రిస్మస్ వేడుకలు





**మెదక్,డిసెంబర్ 25(సూర్యరేఖ)** ఆసియాలోనే రెండో పెద్దదైన మెదక్ చర్చిలో శతాబ్ది క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. తెల్లవారుజామున 4.30 గంటలకు ప్రాతఃకాల ఆరాధనతో క్రిస్మస్ మహోత్సవం ప్రారంభమైంది. చర్చి ఆనవాయితీ ప్రకారం శిలువను ఊరేగింపుగా తీసుకువచ్చి ప్రతిష్ఠాపన చేశారు. భక్తులకు ఇన్‌ఛార్జి బిషప్ రూబెన్ మార్క్ దైవసందేశం ఇచ్చారు.ఆసియా ఖండంలోనే రెండో అతిపెద్ద చర్చిలో క్రిస్మస్ వేడుకలు జరుపుకోవడం సంతోషకరమన్నారు.సమస్త మానవాళికి ఏసుప్రభువు ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. నిస్వార్థంగా ఏసుక్రీస్తు మార్గాన్ని అనుసరిస్తూ జీవించాలని కోరారు.

# రాజేంద్రనగర్ సర్కిల్ లో భక్తి శ్రద్ధలతో క్రిస్మస్ వేడుకలు











**రాజేంద్రనగర్,డిసెంబర్ 25** ప్రతి క్రైస్తవ విశ్వాసీ తమ హృదయమనే ఇంట్లోకి యేసయ్యను చేర్చుకోవాలని, అప్పుడు జీవ గ్రంథములో వారి పేర్లు చేర్చబడతాయని రాజేంద్రనగర్ మన్నా ఫుల్ గాస్పెల్ చర్చి పాస్టర్ రెవరెండ్ సీహెచ్ జాన్ మోజెస్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో బుధవారం రాజేంద్రనగర్ మన్నా ఫుల్ గాస్పెల్ చర్చిలో క్రిస్మస్ ఆరాధనలు నిర్వహించారు.క్రిస్మస్ ఆరాధనలలో రెవరెండ్ పీహెచ్ జాన్ మోజెస్ మాట్లాడుతూ ఏ ఇంట్లో యేసయ్యను చేర్చుకుం టారో ఆ ఇల్లు దేవుని ఇల్లుగా మారుతుందన్నారు.దేవుని ఇల్లుగా మారిన ఇండ్లలో, వారి జీవితాలలో ఎల్లప్పుడు సమృద్ధి, సంతోషం, ఆరోగ్యం ఉంటుందన్నారు.ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి,మంత్రుల బృందం, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్, కార్పొరేటర్ పి.అర్చన జయప్రకాశ్ లతో పాటు అధికారుల కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రాజేంద్రనగర్ జీహెచ్ఎంసీ కమ్యూనిటీ ఆర్గనైజర్ లక్ష్మణ్ తో కలసి రెవరెండ్ సీహెచ్ జాన్ మోజెస్,సిస్టర్ సీహెచ్ ప్రభావతి మోజెన్,సండే స్కూల్ టీచర్లు క్రిస్మస్ కేక్ కట్ చేశారు. చర్చి పాస్టర్ రెవరెండ్ సీహెచ్ జాన్ మోజెస్,సిస్టర్ సీహెచ్ ప్రభాతపతి మోజెస్ లతో పాటు ప్రభుత్వ ప్రతినిధిగా క్రిస్మస్ వేడుకలకు హాజరైన జీహెచ్ఎంసీ రాజేంద్రనగర్ సర్కిల్ కమ్యూనిటీ ఆర్గనైజర్ లక్ష్మణ్ ను సంఘ సభ్యులు శాలువ, పూలమాలతో సన్మానించారు.అనంతరం అందరు క్రిస్మస్ విందులో పాల్గొన్నారు.క్రిస్మస్ వేడుకలకు హాజరైన వారందరికి ప్రత్యేకంగా తయారు చేయించిన కేక్ లు బహుకరించారు.

**ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి పి.సబితాఇంద్రారెడ్డి. :**

రాజేంద్రనగర్ కు చెందిన మాజీ కౌన్సిలర్ కె.సౌభాగ్య ఆధ్వర్యంలో బుధవారం శ్రీనగర్ లో గల మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి నివాసానికి వెళ్లి ఆమె చేత క్రిస్మస్ కేక్ కట్ చేయించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జీ పి.కార్తీక్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ...రాజేంద్రనగర్ నియో జకవర్గం ప్రజలందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

**బీజేపీ ఏ కులానికి,మతానికి వ్యతిరేకం కాదు:**
**– కార్పోరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

దుర్గానగర్ లోని ఎలోహిమ్ ప్రార్ధన మందిరంలో జరిగిన ప్రభుత్వ క్రిస్మస్ వేడుకలలో మైలార్దే వుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీజేపీ ఏ మతానికి, కులానికి వ్యతిరేకం కాదన్నారు. 2015 నుంచి ఎలోహిమ్ ప్రార్ధన మందిరం పాస్టర్ రెవరెండ్ సీహెచ్ సునీల్ సామ్యూల్ తనకు బాగా తెలుసన్నారు. 2017లో క్రైస్తవులకు సమాధుల కోసం స్థలం కావాలంటే తన స్వంత ఖర్చుతో రెండెకరాల భూమిని షాబాద్ ప్రాంతంలో ఇప్పించడం జరిగిందన్నారు. తాను ఎల్లప్పుడు మీ అందరికి అందుబాటులో ఉంటానన్నారు. క్రిస్మస్ ఆరాధనలలో శివరాంపల్లికి చెందిన పాస్టర్ బట్టు శ్రీకాంత్ బైబిల్ సందేశాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ సీహెచ్ కస్తూరి ప్రసన్న, బ్రదర్ ఎలియాజర్ అభిషేక్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

**ప్రభుత్వ సహకారంతో..**

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని వివిధ చర్చీలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.చింతల్ మెట్ లోని బెదెస్తా మిషన్ గాస్పెల్ చర్చిలో రెవరెండ్ కె.నతానియేల్,అత్తాపూర్ రాక్ చర్చిలో రెవరెండ్ కె. సుందర్ పాల్, హైదర్ గూడ అగాఫే ప్రేయర్ టెంపుల్ లో పాస్టర్ సోమారం రాజ్ కుమార్, శాస్త్రీపురం కర్మేల్ ప్రార్ధన మందిరంలో రెవరెండ్ థామస్ కురియన్ ఆనంద్ నగర్ లోని షాలేమ్ ప్రార్ధన మందిరంలో పాస్టర్ సీహెచ్ దినకర్. సీహెచ్ లీనా కుమారీల ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

**వివిధ చర్చీలలో... :**

హైదర్ గూడ శివానగర్ లోని డోనాల్డ్ చర్చీలో బిషప్ మోజెస్ కుమార్, పీడీపీ చౌరస్తాలోని హప్పీ హోమ్స్ కాలనీలో గల గాస్పెల్ ట్రంపెట్స్ మినిస్ట్రీస్ లో రెవరెండ్ డాక్టర్ జి.విజయ భూషణం,రెవరెండ్ ప్యాట్రిక్, రాజేంద్రనగర్ లో పాస్టర్ జాన్ బైరోస్, పాస్టర్ అరుణ్ కుమార్, పాస్టర్ అబ్రహాం, బుద్వేల్ కోనేటి ప్రార్ధన మందిరంలో సిస్టర్ ఎస్.యేసుమణి,మెథడిస్ట్ చర్చీలో రెవరెండ్ అశోక్,రెవరెండ్ నతానియేల్, రెవరెండ్ ప్రణీత్ బాబు,రెవరెండ్ గుంటి డానియేల్, ఉప్పరపల్లి హెూరేబు చర్చీలో రెవరెండ్ పి. స్వర్ణకుమార్,ఎర్రబోడలో పాస్టర్ మధు.అత్తాపూర్ లో రెవరెండ్ జేపీ పాల్,రెవరెండ్ సామ్యూల్ రాజు, రెవరెండ్ యేసురత్నం,శివరాంపల్లిలో పాస్టర్ ప్రమోద్,సిస్టర్ పద్మ ఇశ్రాయేల్,పాస్టర్ ప్రభాకర్, శాస్త్రీపురంలో రెవరెండ్ థామస్ కురియన్, కాటేదాన్ లో రెవరెండ్ జె.పాల్ దేవరాజ్,లక్ష్మీగూడలో రెవరెండ్ జాన్ వెస్లీ,బాబుల్ రెడ్డినగర్ లో రెవరెండ్ డి.ఆనంద్ పాల్, మదుబన్ కాలనీలో రెవరెండ్ కె.విజయ్ కుమార్, ఉడంగడ్డలో సిస్టర్ పద్మ,పాస్టర్ కొర్నేలీ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

**బుద్వేల్ లో .....**

మాజీ కౌన్సిలర్ కె.ఎస్ దయానంద్ ఆధ్వర్యంలో బుద్వేల్ లో క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మహ్మద్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# అరాంఘర్ లో ఆటో నిలిపేందుకు అవకాశం కల్పించాలని ఎమ్మెల్యేకు వినతి





**సానుకూలంగా స్పందించి అనుమతించిన ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చొరవ చూపిన ఎమ్మెల్యే**

**రాజేంద్రనగర్,డిసెంబర్25** అరాంఘర్ లో ఆటో కార్మికుల సమస్యను పరిష్కరించాలని సిఐటియు రంగారెడ్డి జిల్లా ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి జాజాల రుద్రకుమార్ అన్నారు.ఆటో కార్మికుల సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ను సిఐటియు రాజేంద్రనగర్ మండల ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి కాలే రాజు అధ్యక్షతన మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ మేరకు ఎమ్మెల్యేకు సమస్యను వివరించి వినతి పత్రాన్ని అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ. అరాంఘర్ నుంచి మెహిదీపట్నం బస్టాప్ రోడ్లో చాలా సంవత్సరాల కాలం నుంచి ఆటో నడుపుతూ సుమారు 50 మంది ఆటో కార్మికులు జీవనం సాగిస్తున్నారని అన్నారు. అయితే అరాంఘర్ చౌరస్తాలో పబ్లిక్ పెరిగిపోవడంతో అక్కడ ఆటోలు నిలిపేందుకు ఇబ్బంది అవుతుందని ఎమ్మెల్యేకు వివరించారు. అయితే సమస్య పరిష్కారానికి చౌరస్తాలోని పిల్లర్ నెంబర్ 319,320 మధ్యగల ఖాళీ స్థలాన్ని ఆటో కార్మికులకు కేటాయించాలని వారు ఆటోలు పార్క్ చేసుకునేందుకు అవకాశం కల్పించాలని కోరినట్లు తెలిపారు. ఈ విషయాన్ని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్కు మున్సిపల్ సిబ్బంది దృష్టికి తీసుకెళ్లి సమస్యను వివరించినట్లు ఎమ్మెల్యేకు తెలియజేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే స్పందించి తక్షణమే ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మున్సిపల్ సిబ్బందితో మాట్లాడి కార్మికులకు సహకరించాలని కోరారు.నిబంధనలు పాటిస్తూ ఆటోలు నిలిపేందుకు అవకాశం కల్పించాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ మేరకు అధికారులు సానుకూలంగా స్పందించినట్లు రుద్రకుమార్ వివరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు అరాంఘర్ ఆటో యూనియన్ నాయకులు ఇమ్రాన్,శ్రీను, లతీఫ్, భాష, నారాయణ, మూర్తి నాయక్, ఈశ్వర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## దేశస్థాయిలో మెదక్ చర్చికి గుర్తింపు ప్రత్యేక గుర్తింపు ఉంది..

**ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి**



**మెదక్,డిసెంబర్ 25(సూర్యరేఖ)** వందేళ్లు పూర్తిచేసుకున్న మెదక్ చర్చికి దేశస్థాయిలో గుర్తింపు ఉందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.క్రిస్మస్ సందర్భంగా మెదక్ చర్చి లో నిర్వహించిన వేడుకల్లో ముఖ్యమంత్రి పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భం గా సీఎం మాట్లాడారు.. స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, మాజీ ఎమ్మెల్యే హన్మంత రావు విజ్ఞప్తి మేరకు మెదక్ చర్చి అభివృద్ధికి నిధులు కేటాయించామని చెప్పారు. పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ఇక్కడికి వచ్చానని..సీఎం హెూదాలో మళ్లీ వస్తానని అప్పట్లో మాటిచ్చానని రేవంత్‌రెడ్డి గుర్తుచేసుకున్నారు.క్రిస్మస్ సందర్భంగా అందరినీ కలుసుకో వడం ఆనందంగా ఉందని చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయనున్న ఇందిరమ్మ ఇళ్లలో దళిత,గిరిజన క్రైస్తవులకు అత్యధికంగా లబ్ధి చేకూరుతుందన్నారు. ఆరోగ్యశ్రీ సాయాన్ని రూ.10 లక్షలకు పెంచామని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నా మని చెప్పారు. రైతులకు రూ.21వేల కోట్ల రుణమాఫీ చేశామని సీఎం వివరించారు.

## ఘనంగా ఈదులకంటి మహేష్ జన్మదిన వేడుకలు..



**గండిపేట్,డిసెంబర్25** మణికొండ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఈదులకంటి మహేష్ కు మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాల జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.మహేష్ జన్మదిన సందర్భంగా ఆయనను ఘనంగా సత్కరించి వేడుకలను ఘనంగా జరిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మహేష్ భారత రాష్ట్ర సమితి పార్టీ కోసం శ్రమిస్తున్నారని,ఆయన పార్టీ బలోపేతానికి అన్ని విధాల చొరవ చూపుతున్నట్లు వివరించారు.ఆయన సేవలు భారత రాష్ట్ర సమితి మర్చిపోలేదని వివరించారు.మహేష్ నిండు నూరేళ్లు కుటుంబ సభ్యులతో సంతోషంగా ఉంటూ పార్టీ బలోపేతానికి మరింత శ్రమించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జి.రాఘవేందర్ కే. ధనరాజ్,రూపరెడ్డి,యాదయ్య,జి.నరేందర్,మల్యాద్రి నాయుడు, ఉపేందర్ నాథ్ రెడ్డి,సంఘం శ్రీకాంత్,రాజేంద్రప్రసాద్,షేక్ ఆరీఫ్,బొడ్డు శ్రీధర్,ఆరీఫ్ మహమ్మద్,టైగర్ రేఖ,రమణారెడ్డి,సుమ,అనుష,బిందు,తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.

## అత్తాపూర్ ఢిల్లీ బచ్పన్ పాఠశాలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు..

**ఆనందోత్సాహాల నడుమ పాల్గొన్న విద్యార్థులు,ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది**



**రాజేంద్రనగర్,డిసెంబర్25** క్రిస్మస్ వేడుకలు ఐక్యతను నింపుతాయని రాజేంద్రనగర్ అత్తాపూర్ ఢిల్లీ బచ్పన్ స్కూల్ ప్రిన్సిపాల్ జ్యోతి రెడ్డి అన్నారు.క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకొని రాజేంద్రనగర్ సర్కిల్లోని అత్తాపూర్ ఢిల్లీ బచ్పన్ స్కూల్లో క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా చిన్నారులు డ్యాన్సులతో అలరించారు.హ్యాపీ క్రిస్మస్ డే అంటూ నినాదాలు చేయడంతో పాఠశాల ప్రాంగణం మార్మోగింది.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జ్యోతి రెడ్డి మాట్లాడుతూ..పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు మన సంస్కృతి,సాంప్రదాయాలను తెలియజేసేలా ప్రతి వేడుకను నిర్వహించడం జరుగుతుందని అన్నారు.జాతీయ పండుగలు,ఇతర పండుగలు ఉన్నా పాఠశాలలో తప్పకుండా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.దీంతోపాటు ఆయా పండుగల గొప్పతనాన్ని విద్యార్థులకు అర్థమయ్యేలా తెలియజేసి ఆ పండుగ ప్రాముఖ్యతను వివరిస్తామని అన్నారు.ప్రతి ఏడాది విద్యార్థులతో కలసి క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని అన్నారు.ఈ మేరకు పాఠశాల సిబ్బంది సైతం సహకరిస్తున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ నాగేశ్వరి, పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది,చిన్నారులు పాల్గొన్నారు

## క్రిస్మస్ పండగ వేడుకలో పాల్గొన్న రజిత పరమేశ్వర్ రెడ్డి దంపతులు



**ఉప్పల్,డిసెంబర్25( సూర్య రేఖ)** క్రిస్మస్ పండగ అంటే ప్రేమను పంచే పండగ అని ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి,ఉప్పల్ కార్పొరేటర్ రజిత రెడ్డిలు అన్నారు.రామంతాపూర్ చర్చి కాలనీలోని లూర్దు మాత చర్చిలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి,ఉప్పల్ కార్పొరేటర్ రజిత రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మానవ సంబంధాలు కొరవడుతున్న ప్రేమను,క్షమాపణ అనే గుణంతో తిరిగి భూమిపై పునరుద్ధరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఫాదర్ దినేష్,శర్వి ఫ్రాన్సిస్,సుధాకర్ పోలిశెట్టి,బొక్క సురేష్,రత్నరెడ్డి,మరి రెడ్డి,ఎం భాస్కర్,డేవిడ్ సతీష్,రోజ్ మేరీ,వినయ్ పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ లో ఘనంగా వాజ్‌పేయి జయంతి వేడుకలు





**నివాళులర్పించిన రంగారెడ్డి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్,బొక్క బాల్ రెడ్డిలు**

**రాజేంద్రనగర్,డిసెంబర్25** మాజీ ప్రధాని, భారతరత్న, దివంగత అటల్ బిహారీ వాజ్‌పేయి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు పని చేయాలని రంగారెడ్డి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్, రాష్ట్ర యువమోర్చా మాజీ కార్యదర్శి బొక్క బాల్ రెడ్డిలు అన్నారు. ఆయన చూపిన స్ఫూర్తితో భారతీయ జనతా పార్టీ నాయకులు,కార్యకర్తలు పనిచేయాలని వారు పిలుపునిచ్చారు.అటల్ బిహారీ వాజ్‌పేయి 100 వ జయంతిని రాజేంద్రనగర్ డివిజన్ ఉప్పర్‌పల్లిలో డివిజన్ బిజెపి ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ. పరిస్థితిలు మారిన వ్యక్తిత్వం చంపుకోకుండా నిలబడిన గొప్ప మహానేత అని గుర్తు చేశారు.అవకాశం కోసం రంగులు మార్చకుండా విలువలతో కూడిన రాజకీయం చేసిన గొప్ప నాయకుడు ఆయన అని కొనియాడారు.ప్రస్తుత రాజకీయాలు అందుకు విరుద్ధంగా ఉన్నాయని వివరించారు.అధికారం కోసం విలువలు మారుస్తున్న నాయకులకు కరదీపిక లాంటి గొప్ప వ్యక్తి అని,శత్రువులు సైతం శభాష్ అనే గొప్ప నాయకుడు వాజ్‌పేయి అని గుర్తు చేశారు.పదవి కోసం పాకులాడకుండా ప్రధాని పదవిని సైతం తృణప్రాయంగా వదిలేసిన బిజెపి శిఖర సమానుడని వివరించారు.ఆయన నేటి యువతకు ఆదర్శనీయుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ పి.మల్లేష్ యాదవ్, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మొంద్ర కొమురయ్య,రంగారెడ్డి జిల్లా యువ మోర్చా ఉపాధ్యక్షులు గోనె శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు ఎస్.విఠల్,ఎల్ వెంకటేష్,మల్లేష్ చారి,పవన్ కుమార్, సాగర్,కరుణాకర్ గౌడ్,శ్రీనివాస్ రెడ్డి, ప్రకాష్ నాయక్,వంశీ,బిజెపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏసుక్రీస్తు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలి









**రాజేంద్రనగర్ బిజెపి ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**రాజేంద్రనగర్,డిసెంబర్25** క్రైస్తవ సోదరులు క్రిస్మస్ వేడుకలను సంతోషకర వాతావరణంలో నిర్వహించుకోవాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.బుధవారం క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకొని నియోజకవర్గం పరిధిలోని దుర్గా నగర్ యెల్లోహీం గ్రేస్ గాస్పెల్ చర్చిలో మేరీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని క్రైస్తవ సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు.అనంతరం తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ. ఏసుక్రీస్తు ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని అన్నారు.ఆయన చూపిన కరుణ,దయ మానవాళికి మార్గదర్శకాలని వివరించారు.ఆయన స్ఫూర్తిని నింపుకొని సాటి మనిషితో ప్రేమగా మెలగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాస్టర్ శ్రీకాంత్,పాస్టర్ పాల్ దేవరాజ్,కస్తూరి ప్రసన్న,సోలమన్ అండ్ ఫ్యామిలీ, రాజేష్, దివాకర్, జానీ, విష్ణు,అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

# అటల్ బిహారీ వాజ్‌పేయి ఆశయ సాధన కోసం పనిచేయాలి





**ప్రధానిగా ఆయన చెరగని ముద్ర వేశారు..**

**బిజెపి ఓబీసీ మోర్చా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బుద్దాల లక్ష్మీనారాయణ**

**గండిపేట్,డిసెంబర్25** భారతరత్న మాజీ ప్రధాని దివంగత అటల్ బిహారీ వాజ్‌పేయి నేటి తరానికి ఆదర్శనీయుడని రంగారెడ్డి జిల్లా బిజెపి ఓబీసీ మోర్చా అధ్యక్షులు దుద్దాల లక్ష్మి నారాయణ అన్నారు.బుధవారం మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి 100 వ జయంతిని గండిపేట్ మండల పరిధిలోని నార్సింగి మున్సిపాలిటీ అధ్యక్షులు చిక్కిరి బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కోకాపేట్ లో మున్సిపల్ సిబ్బందికి దుప్పట్లను పంపిణీ చేశారు.అలాగే స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన లక్ష్మీనారాయణ దుప్పట్లను పంపిణీ చేయడంతో పాటు స్వచ్ఛభారత్ లో పాల్గొన్నారు.అనంతరం లక్ష్మీనారాయణ మాట్లాడుతూ...భారతీయ జనతా పార్టీ నాయకులు అటల్ బిహారీ వాజ్‌పేయి ఆశయ సాధన కోసం పని చేయాలని అన్నారు. ప్రధానిగా దేశంలో ఆయన చెరగని ముద్ర వేశారని గుర్తు చేశారు. వాజ్‌పేయి అనేక సంస్కరణలు తీసుకువచ్చి దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించారని గుర్తు చేశారు.ఆయన స్ఫూర్తి నేటికి మరువలేనిదని వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో రంగా రెడ్డి జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి నర్సింహారెడ్డి, కార్యవర్గ సభ్యులు మండే నాగేష్, బుచ్చిరెడ్డి,కౌకుంట్ల ప్రభాకర్,రంగారెడ్డి జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి ఆలూరి జైపాల్ రెడ్డి,నార్సింగ్ మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు డి నాగేష్, డి శ్రీనివాస్,బికిరణ్,నార్సింగ్ మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి గోవిందు గారి శివరాజ్, నార్సింగ్ మున్సిపాలిటీ ఎస్సీ మోర్చా అధ్యక్షులు మద్దూరి అనిల్ కుమార్, నార్సింగ్ మున్సిపాలిటీ ఓబీసీ మోర్చా అధ్యక్షులు ఎస్.శేఖర్ అప్ప, రాజేందర్ రెడ్డి, రాజ్, కిరణ్,కుమ్మరి చిన్నప్ప, అరవింద్, రవి,కృష్ణ గౌడ్, సాయి, కిరణ్, వెంకటేష్, గణేష్, చంద్ర మౌళి,కార్తీక్,దాసరి కృష్ణ, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




**ఉప్పల్,డిసెంబర్25(సూర్య రేఖ)** ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు,క్రైస్తవ సోదర, సోదరీ మణులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. మీర్ పేట హౌసింగ్ బోర్డు కాలనీ డివిజన్ లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో భాగంగా చర్చ్ ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రేమా భావాన్ని,సేవాతత్పరతను,క్షమా గుణాన్నీ బోధించిన క్రీస్తు జన్మదినం క్రైస్తవులకు అత్యంత సంతోషకరమైన రోజు అని పేర్కొన్నారు.కుటుంబ సమేతంగా సుఖసంతోషాలతో క్రిస్మస్ వేడుక జరుపుకోవాలని ఆకాంక్షించారు.యేసు క్రీస్తు దీవెనలు ప్రతి ఒక్కరికీ లభించాలని,అందరూ సంతోషంగా జీవించాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ప్రభుదాస్,మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య,బీఆర్ఎస్ పార్టీ నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి,పాస్టర్ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## మన్నె సుబ్రమణ్యం పార్థివదేహానికి నివాళి అర్పించిన పరమేశ్వర్ రెడ్డి దంపతులు



**ఉప్పల్,డిసెంబర్25(సూర్య రేఖ)** ప్రముఖ పారిశ్రామికవేత్త,సమాజ సేవకుడు మన్నె సుబ్రమణ్యం పార్థివదేహానికి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి,ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి నివాళులు అర్పించారు.సుబ్రమణ్యం అకాల మరణవార్త తెలియగానే బుధవారం రజితాపరమేశ్వర్ రెడ్డి దంపతులు సుబ్రమణ్యం నివాసానికి చేరుకున్నారు.కాంగ్రెస్ నాయకులు సీతారాం రెడ్డి,ప్రసాద్,విట్టల్ నాయక్,అజీజ్,పెద్ది శ్రీనివాస్,ప్రవీణ్,నర్సింహా కార్యకర్తలతో కలిసి సుబ్రమణ్యం పార్థివదేహానికి నివాళులు అర్పించారు.సుబ్రమణ్యం మృతి సమాజానికి తీరని లోటని,వారి కుటుంబానికి భగవంతుడు మనోధైర్యం కల్పించాలని ఆకాంక్షించారు.

## ఘనంగా మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారి వాజ్ పేయి జన్మదిన వేడుకలు



**ఉప్పల్,డిసెంబర్25(సూర్య రేఖ)** అటల్ బిహారీ వాజ్పేయి జీవితాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందని మల్లాపూర్ మాజీ కౌన్సిలర్ బిజెపి సీనియర్ నాయకులు కేశవరం ఆంజనేయులు అన్నారు.మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారి వాజ్‌పేయి జన్మదిన వేడుకను మల్లాపూర్ డివిజన్ అశోక్ నగర్,నెహ్రూ నగర్ లో ఘనంగా నిర్వహించారు.నెహ్రూ నగర్ కేబుల్ చౌరస్తాలో స్థానిక నాయకులు చిట్టెవార్, రవిగంగాధర్,టీ.నర్సింహా,నల్ల రాంచందర్ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మల్లాపూర్ మాజీ కౌన్సిలర్,బిజెపి సీనియర్ నాయకులు కేశవరం ఆంజనేయులు మాట్లాడుతూ..ప్రజల కోసమే జీవించి ప్రజల కోసమే ఉన్నంతకాలం పనిచేసిన మహానీయుడు వాజ్ పేయ్ అని కొనియాడారు.ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో రవీంద్ర సాగర్, నిర్మల, నాగేష్, లింగం, నర్సింహా రెడ్డి,రాజ్ కిరణ్ పాల్గొన్నారు.

## నాచారలో ఘనంగా వాజ్ పేయి శతజయంతి వేడుకలు

**పాల్గొన్న బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్**



**ఉప్పల్,డిసెంబర్25(సూర్య రేఖ)** భారతరత్న,మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి శతజయంతి,సుపరిపాలన దినోత్సవం సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గం నాచారం డివిజన్ బీజేపీ ఆధ్వర్యంలో మహనీయుడికి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు,మాజీ శాసనసభ్యులు ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి నేనావత్ రవి నాయక్,జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల నర్సింగరావు,జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్,డివిజన్ అధ్యక్షుడు మల్కా ప్రకాష్,నవీన్ కుమార్, చంద్రమౌళి, రాజిరెడ్డి,మోహన్ రెడ్డి,శ్రీధర్ రెడ్డి,యోగేశ్వర్ రెడ్డి,ఆర్కే నాయుడు,అభిషేక్ గౌడ్, నారాయణరెడ్డి,అంజి కోరాపాక,పువ్వాడ సత్యనారాయణ,ఉదయ్,శ్రీనివాస్ యాదవ్, ప్రతప్ రెడ్డి,నవీన్ రెడ్డి,రమేష్ గౌడ్,అనితా పద్మారెడ్డి,మంజుల వాణి,వరలక్ష్మి,భారతీయ జనతా పార్టీ డివిజన్ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీజేవైఎం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**కామారెడ్డి,డిసెంబర్25(సూర్యరేఖ)** ప్రజాస్వామ్య విలువలను దేశ నలుదిశల చాటిన మహానేత అటల్ బీహార్ వాజ్పేయి అని బీజేవైఎం జిల్లా అధ్యక్షులు నంది వేణు అన్నారు.మాజీ ప్రధాని అటల్ బీహార్ వాజ్ పేయ్ శతజయంతి సందర్భంగా బీజేవైఎం ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా అధ్యక్షులు నంది వేణు మాట్లాడుతూ. పార్టీలకు అతీతంగా భారతీయుల మనసులు గెలిచిన మహానేత అటల్ బిహారి వాజ్పేయి అని గుర్తు చేశారు.తన నాయకత్వంలో నవభారత నిర్మాణానికి బాటలు వేసిన నాయకుడని,ప్రధానమంత్రిగా బిజెపి కురు వృద్ధుడిగా, పార్టీ తొలి అధ్యక్షుడిగా కీర్తి గడించిన మహానేత వాజ్పేయి అని అన్నారు.క్విట్ ఇండియా ఉద్యమం సందర్భంగా రాజకీయాల్లోకి వచ్చి రాజకీయాల్లో చురుకుగా పాల్గొన్నారని తెలిపారు.ఐరాస సభలో హిందీలో ప్రసంగించిన తొలి భారతదేశ వ్యక్తిగా గుర్తింపు పొందడానికి తెలియజేసిన వ్యక్తి అని గుర్తు చేశారు.అటల్ బీహార్ వాజ్పేయిని ఆదర్శంగా తీసుకొని యువత రాజకీయాల్లోకి రావాలని నంది వేణు అన్నారు.ఈ రక్తదాన శిబిరంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు విపుల్ జెన్,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి,అసెంబ్లీ కన్వీనర్ కుంట లక్ష్మారెడ్డి,జిల్లా కార్యదర్శి సంతోష్ రెడ్డి,భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు ఆకుల భరత్ కుమార్,పార్టీ నాయకులు నరేష్, రవీందర్, శ్రీనివాస్, రాజగోపాల్, సాయి,నవీన్,గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



# పటిష్ట భద్రత నడుమ ప్రశాంతంగా ముగిసిన ఉపరాష్ట్రపతి,ముఖ్యమంత్రి పర్యటన





## బందోబస్త్ నిర్వహించిన మల్టీ జోన్ - 1 ఐజి చంద్ర శేఖర్ రెడ్డి,జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి

**మెదక్,డిసెంబర్25(సూర్యరేఖ)** మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం తునికిలోని కృషి విజ్ఞాన కేంద్రానికి ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కర్, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మలు హెలికాప్టర్లో చేరుకున్నారు.ఈ సందర్భంగా వారు కృషి విజ్ఞాన కేంద్రంలో మొక్కలు నాటారు.అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సేంద్రీయ ఎరువులకు సంబంధించిన స్టాల్స్ ను పరిశీలించి,ఆ తరవాత వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించారు.వ్యవసాయ సాగు పద్ధతులపై రైతులతో ముచ్చటించారు.దీంతో పాటు మెదక్ జిల్లాలో రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో పోలీసులు పటిష్ట భద్రత నడుమ ప్రశాంతంగా ముగిసింది.రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పర్యటనలో భాగంగా మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గా అమ్మవారిని దర్శించుకుని అక్కడ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాప న చేసి అక్కడి నుండి ప్రపంచ ప్రసిద్ది సిఎస్ఐ చర్చ్ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు చేసి ప్రజలకు క్రిస్మస్,నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు.ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్, రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పర్యటనలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట భద్రతను జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి బందోబస్తును చేపట్టారు.బందోబస్త్ లో విధులు నిర్వహించిన సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

# కామారెడ్డి జిల్లాలో ఘనంగా మాజీ ప్రధాని శత జయంతి వేడుకలు

**కామారెడ్డి,డిసెంబర్25(సూర్య రేఖ)** కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారి వాజ్పేయి శత జయంతి ఉత్సవాలు ఘనంగా బిజెపి శ్రేణులు జరుపుకున్నారు.కామారెడ్డి జిల్లా కేంద్రంలో భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో అటల్ బిహారి వాజ్పేయి జీవిత చరిత్రపై ప్రదర్శన ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నీలం చిన్న రాజులు మాట్లాడుతూ. అటల్ బిహారీ వాజ్పేయి భారతదేశ 21వ శతాబ్దానికి రూపశిల్పి అని కొనియాడారు.ఆయన పాలన సమయంలో తీసుకొచ్చిన ఆర్థిక సంస్కరణలు భారత దేశ ఆర్థిక పురోగమనానానికి వేదికగా నిలిచాయని ఆయన అన్నారు. కాంగ్రెస్ అధిపత్యానికి ప్రత్యామ్నాయంగా నాయకత్వం వహించడం,భారతీయ జనతా పార్టీకి ఆయన చేసిన సహకారం పునాది అని కొనియాడారు. 1998లో వాజ్పేయి ప్రధానమంత్రిగా ప్రమాణస్వీకారం చేసినప్పుడు 9 ఏళ్లలో నాలుగు సార్వత్రిక ఎన్నికలతో దేశం రాజకీయ అస్థిరతను ఎదుర్కొందని ఆయన అన్నారు. సుస్థిరమైన, సమర్థవంతమైన ప్రభుత్వాన్ని అందించడానికి వాజ్పేయి ఆటుపోట్లను ఎదుర్కొన్నారని గుర్తు చేశారు.వాజ్పేయి పాలన అనేక రంగాలపై దీర్ఘకాలిక ప్రభావం చూపిందని,సాంకేతిక పరిజ్ఞానాన్ని, సామాన్య పౌరులకు అందుబాటులోకి తీసుకురావడం, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ టెలికం, కమ్యూనికేషన్ల ప్రపంచంలో ఒక పెద్ద ఎత్తుకు, భారతదేశం పొడవు, వెడల్పులను కలుపుతూ సారున చతుర్భుజి ప్రాజెక్టును ప్రారంభించడం వంటి ఎన్నో పథకాలు తెచ్చారని ఆయన గుర్తు చేశారు.వాజ్పేయి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సాంఘిక సంక్షేమ పథకాలైన సర్వ శిక్ష అభియాన్ తో పాటు ఆధునిక విద్యను అందరికీ అందుబాటులోకి తీసుకురావడానికి వాజ్పేయి కృషి చేశారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు విప్లెన్,పార్టీ నాయకులు రంజిత్, మోహన్, రామ్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శులు నరేందర్ రెడ్డి, రవీందర్రావు,అసెంబ్లీ కన్వీనర్ లక్ష్మారెడ్డి,పట్టణ అధ్యక్షులు భరత్ కుమార్, నాయకులు విట్టల్, బాలరాజు, సంతోష్, వేణు, రవీందర్, శ్రీనివాస్, ప్రతాప్, శ్రీకాంత్, ప్రవీణ్,గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.అదే విధంగా ఎల్లారెడ్డి నియోజకవర్గ కామారెడ్డి మండల కేంద్రంలో పార్టీ సీనియర్ నాయకులు సంజీవ్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి శతజయంతి ఉత్సవాలు జరుపుకున్నారు.



## అయ్యప్ప స్వామి మహా పడిపూజలో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్,డిసెంబర్25(సూర్య రేఖ)** మీర్ పేట హౌసింగ్ బోర్డు కాలనీ డివిజన్ పరిధిలో గల కైలాసగిరి అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో మల్లికార్జున స్వామి ఆలయంలో నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజలో ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పోలపాక అంజయ్య,ఉదయ్ కిరణ్ స్వామి,అనిల్ గుప్తా,సమ్మయ్య,యాకయ్య,వెంకట్ హర్ష రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొల్చారం మండలంలో..ఘనంగా క్రిస్టమస్ పండగ వేడుకలు





**కొల్చారం,డిసెంబర్25(సూర్య రేఖ)** మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో చిన్న ఘనాపూర్, కోనాపూర్, ఎన గండ్ల, పైతర, వరిగుంతం, పోతంశెట్టిపల్లి బుధవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం వివిధ గ్రామాల దైవ సేవకులు ప్రార్థన మందిరంలో భక్తులకు వాక్యాదానాన్ని ధ్యానించి,బైబిల్ పాఠాలు చదువుతూ,పాటలు పాడుతూ కొల్చారం మండల వ్యాప్తంగా ఘనంగా క్రిస్మస్ పండుగ వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా అలంకరించిన పాకలు,సర్వాంగ సుందరంగా ముస్తాబైన చర్చిలు విశ్వాసులతో కిటకిటలాడాయి. గ్రామాలలో చర్చీలలో క్రైస్తవ సోదర సోదరీమనులు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.యేసుప్రభు నామస్మరణతో కేకులు కట్ చేస్తూ ప్రార్థనలు నిర్వహించారు. శాంతి సందేశాలను అందించారు.దీపాల కాంతుల ఆలయ అలంకరణలో చర్చిలు దగదగా మెరిసి పోయాయి.అనంతరం చిన్న ఘనాపూర్ గ్రామంలో దైవ సేవకులు జకరయ్య భక్తులకు చక్కటి వాక్య ధాన్యాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని క్రిస్ మస్ పండుగను ఘనంగా జరుపుకున్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో సీఎంతో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే మదన్మోహన్



**కామారెడ్డి,డిసెంబర్25(సూర్య రేఖ)** క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని మెదక్ చర్చి శతాబ్ది ఉత్సవాల్లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ పాల్గొన్నారు.అనంతరం ఎమ్మెల్యే మదన్మోహన్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖ శాంతులతో జీవించేలా ఆ యేసు ప్రభువును కోరుకున్నట్లు తెలిపారు. అంతకుముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుష్పగుచ్చం అందించి ఘన స్వాగతం పలికారు.రాష్ట్ర మంత్రులు దామోదర రాజనర్సింహ,కొండా సురేఖ,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,జహీరాబాద్ పార్లమెంటు సభ్యులు సురేష్ కుమార్,షెట్కార్,మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్,మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు,పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తో పాటు కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**జీహెచ్ఎంసీ కార్మికులకు దుస్తులు పంపిణీ**



**ఉప్పల్,డిసెంబర్25(సూర్య రేఖ)** ఉప్పల్ గాంధీనగర్ జెరుషలేము ప్రేయర్ మినిస్ట్రీస్ ఆద్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా క్రైస్తవ దర్మ ప్రచార పరిరక్షణ సమితి అధ్యక్షులు జెరుషలేము మత్తయ్య మాట్లాడుతూ..ప్రపంచ చరిత్రలో యుగ పురుషుడుగా యేసుక్రీస్తు జననంతో కాలమానం ప్రారంభం అయిందని గుర్తు చేశారు.క్రిస్మస్ పండుగగా ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవులు జరుపుకునే పండుగ అని తెలిపారు.ఈ సందర్భంగా జీఎచ్ఎంసీ కార్మికులకు దుస్తులు పంపిణీ చేసి కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్ పి.జాన్,జోస్పిన్,ఏనోషు బాబు,ఎబ్నేజ్ హెప్సిభ, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# షకీనా ఫెలోషిప్ చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు





## తెలంగాణ రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి

**తుర్కయంజాల్,డిసెంబర్25(సూర్య రేఖ)** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మునగనూరు క్రిస్టియన్ అసోసియేషన్ అధ్యక్షులు పాస్టర్ ఇషాకర్ ఆధ్వర్యంలో బుధవారం రోజు షకీనా ఫెలోషిప్ చర్చిలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకల్లో ముఖ్యఅతిథిగ తెలంగాణ రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్‌రెడ్డి రామ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మల్‌రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ..క్రిస్టియన్ సమాజానికి పవిత్ర క్రిస్మస్ పండుగ,భారతీయ సంస్కృతికి ఎంతో బలమైందని, కుల,మతాలకు అతీతంగా ఇక్కడ అందరికీ గౌరవం ఉంటుందని తెలిపారు.క్రిస్టియన్ మిషనరీలు నడిపిస్తున్న స్కూళ్లు,ఆస్పత్రుల గురించి చర్చించి అభినందించారు.విద్య వ్యాపారంగా మారిన రోజుల్లో అతి తక్కువ ఖర్చుతో క్రిస్టియన్ మిషనరీలు నాణ్యమైన విద్యను అందించాయని అన్నారు.భారత దేశం మత సామరస్యానికి ప్రతీక అని, ఇందిరమ్మ రాజ్యంలో అమలు చేసే సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి చేర్చేలా బాధ్యతగా పని చేస్తున్నట్టు వివరించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త కుర్మా శివకుమార్,కౌన్సిలర్ వేముల స్వాతి అమరేందర్ రెడ్డి,కో ఆప్షన్ సభ్యులు సువర్ణ రాజు గౌడ్, తుర్కయంజాల్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గుత్త వెంకట్ రెడ్డి, పాండు రంగ,రాజేష్ గౌడ్,గంగాధర్,కే మధుసూదన్ రెడ్డి, మాధవరెడ్డి,కుమార్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ పర్యటనకు విచ్చేసిన సీఎం రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం

**- ముఖ్యమంత్రితో పాటు హాజరైన మంత్రులు దామోదర రాజ నరసింహ,కొండా సురేఖ,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



**కొల్చారం,డిసెంబర్25(సూర్య రేఖ)** మెదక్ జిల్లాలోని ఏడుపాయల,వన దుర్గా భవాని ఆలయంతో పాటు క్రిస్మస్ సందర్భంగా మెదక్ జిల్లా కేంద్రం చర్చిలో జరిగిన శతాబ్ది వేడుకల్లో పాల్గొనడానికి సీఎం రేవంత్ రెడ్డి వచ్చారు.దీంతో కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో సీఎంకు ఘన స్వాగతం పలికారు. బేగంపేట నుంచి హెలికాప్టర్ ద్వారా కొల్చారం మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి శివారులోని కురవగడ్డ ప్రాంతంలో ఏర్పాటుచేసిన హెలిప్యాడ్ వద్ద ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు.అనంతరం ముఖ్యమంత్రితో పాటు పీసీసీ మహేష్ గౌడ్,మంత్రులు దామోదర రాజనరసింహ,కొండా సురేఖ,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,ఎంపీ సురేష్ షెట్కర్,ఎమ్మెల్యే రోహిత్,సంజీవ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు,టీజిఐఐసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి,డీసీసీ ప్రెసిడెంట్ ఆంజనేయులు గౌడ్,మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి,గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి,నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డిలతో కలిసి ఏడుపాయల వనదుర్గ అమ్మ ఆలయానికి చేరుకున్నారు. కనదుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి దుర్గమ్మను దర్శించుకుని ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్, నాయకులు ఎల్లు గారి శ్రీనివాస్ రెడ్డి,దేవన గారి శేఖర్, గంగసాని మహేశ్వర్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి,శేఖర్ రెడ్డి,వి శేఖర్ రెడ్డి,గోవర్ధన్,బండి రమేష్,దుర్గేష్ గౌడ్,అంజా గౌడ్, జనార్దన్ రెడ్డి,ప్రవీణ్ రెడ్డి తదితర నాయకులు,కార్యకర్తలు,పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

# క్రీస్తు బోధనలు పాటిస్తే ప్రశాంత జీవితం..





**ప్రేమ,శాంతి ద్వారా ఏదైనా సాధించవచ్చు..**

**గ్రేస్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు కుమారి అబ్బేసి సదాలక్ష్మి**

**రాజేంద్రనగర్,డిసెంబర్ 25** అందరూ సుఖ సంతోషాలతో ఉండాలన్నదే ఏసుక్రీస్తు బోధనాల సారాంశమని తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు,గ్రేస్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు కుమారి అబ్బేసి సదాలక్ష్మి అన్నారు.ఈ మేరకు బుధవారం క్రిస్మస్ సందర్భంగా గ్రేస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.శివరాంపల్లి బస్తీలోని నైట్ సెంటలో వృద్ధులకు బట్టల పంపిణీ చేశారు.వృద్ధులతో కలిసి సదాలక్ష్మి కేక్ కట్ చేశారు.అనంతరం గ్రేస్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు కుమారి అబ్బేసి సదాలక్ష్మి మాట్లాడుతూ... ఇరుగు పొరుగు వారిని ప్రేమతత్వంతో చూడాలని వారు తిరిగి ప్రేమను మనకు పంచుతారని ఆమె తెలిపారు. ప్రేమ,శాంతి ద్వారా ఏదైనా సాధించవచ్చని అని క్రీస్తు బోధనలు,ఆయన ఆచరించిన విధానం బట్టి మానవాళికి తెలుస్తుందన్నారు.ప్రపంచంలో అత్యధికమంది ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ జరుపుకునే క్రిస్మస్ పండుగను క్రైస్తవులంతా సంతోషంగా చేసుకోవాలని కోరారు.అందరి సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని సదాలక్ష్మి తెలిపారు.మానవ జీవితంలోని అశాంతిని, అజ్ఞానాన్ని తొలగించడానికి, సమాజాన్ని అంధకారం నుంచి వెలుగు దిశగా నడిపించడానికి మూరు?ల దురాగతాలను భరించి, అవమానాలను సహించి చివరికి సిలువనెక్కిన క్రీస్తు జన్మదినం అని అన్నారు.క్రీస్తు బోధనలో ప్రశాంతత ఉంటుందని ఆమె తెలిపారు. ప్రేమ, త్యాగం, సమానత్వం. నసించిపోయిన వాటిని వెతికి రక్షించడాని ఏసు 2000 ఏళ్ళ క్రితం జన్మించాడని,ప్రేమ,త్యాగం, సమానత్వాన్ని భోదించాడు.శత్రువును సైతం నా ప్రేమించమన్న యేసు బోధన శాంతి సమాజ స్థాపనకు ఉత్తమ మార్గం కరుణామయుడైన యేసు దీవెనలు ప్రజలకు అందాలని కోరుతూ అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ ధర్మాన్ని ఆచరించేవారికి ధైర్యం మెండుగా ఉంటుంది. అనేందుకు ఏసు క్రీస్తు జీవితమే ఒక తార్కాణం. ధర్మం



కోసమే పెద్దలను ప్రశ్నించి శిలువ ఎక్కారు. అయినప్పటికీ ఏ దశలోనూ భయపడకుండా తన సువార్తను ఎంతో సహనంతో,సాహసంతో ప్రవచించారు. క్షమ, కరుణ, ప్రేమ,త్యాగం అనేవి మానవ జీవితానికి అవసరమని. వాటిని పాటించాలని చెప్పిన క్రీస్తు బోధనలను అందరూ ఆచరించాలని తెలిపారు.ప్రతి ఏడాది క్రిస్మస్ వేడుకలు పురస్కరించుకొని వృద్ధులకు బట్టలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రేస్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, వృద్ధులు, తదితరులు, పాల్గొన్నారు.

## ముగిసిన మల్లికార్జున స్వామి జాతర



**కామారెడ్డి,డిసెంబర్25(సూర్య రేఖ)** కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లిలో వెలిసిన శ్రీ మల్లికార్జున స్వామి జాతర బుధవారంతో ముగిసింది.చివరి రోజున మల్లికార్జున స్వామి మేడాలమ్మ గొల్ల కేతమ్మ నాగవల్లి కార్యక్రమం ఒగ్గు కళాకారులతో నిర్వహించారు.ఐదు రోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా ఘనంగా వీడిసి ప్రతినిధులు నిర్వహించారు.మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవానికి లింగాపూర్ సరం పల్లె రామారెడ్డి రాజంపేట గ్రామ ప్రజలు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు సీనియర్ నాయకులు పైడి ఎల్లారెడ్డి,భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు కుంట లక్ష్మారెడ్డి,బండారి నరేందర్ రెడ్డి,విపుల్ మనోహర్ రెడ్డి,రాజు పాటిల్,నంది వేణు,కాసర్ల రవీందర్,భారతీయ జనతా పార్టీ కౌన్సిలర్ శ్రీనివాస్ లు ఐదు రోజులపాటు నిర్వహించిన జాతర ఆదాయం లెక్కింపు బుధవారం రాత్రి చేపట్టారు.గ్రామ అభివృద్ధి కమిటీ నిర్వాహకులు వీడిసి అధ్యక్షుడు గంగారం మాట్లాడుతూ..అగ్నిగుండాలు,ఒడిబియ్యం,కళ్యాణ కట్నాలు హుండి వేలంపాట ద్వారా రూ.80,682 రూపాయలు సమకూర్చిందని వీడిసి అధ్యక్షులు గంగారం తెలిపారు.చివరి రోజైనా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ముత్తారం మండల కేంద్రంలో క్రిస్మస్ వేడుకలు




**ముత్తారం,డిసెంబర్25(సూర్యరేఖ)** ముత్తారం మండల కేంద్రంలోని కల్వరి క్రీస్తు ప్రార్థన మందిరంలో పాస్టర్ చెరుకుపల్లి సుదర్శన్ ఆధ్వర్యంలో క్రిస్మస్ పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈ వేడుక సందర్భంగా ప్రార్థన మందిరాన్ని విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలంకరించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.అనంతరం పాస్టర్ చెరుకుపల్లి సుదర్శన్ ప్రత్యేకమైన కేక్ కట్ చేసి సంఘం సభ్యులకు అందజేశారు.ఈ వేడుకను ఉదయం మొదలుకొని సాయంకాలం వరకు సంగీత వాయిద్యాలతో పాటలు పాడుతూ సహపంక్తి భోజనాలతో కోలాహలంగా జరుపుకున్నారు.ఈ వేడుకలో సంఘ సభ్యులు అంబటి చంద్రమౌళి రొడ్డ సంపత్,ఇనుముల శ్రీనివాస్,అంబటి శివకుమార్,భేద సంపత్,గుండా కుమార్,రోడ్డ శ్రావణ్,రొయ్యల రాజ్ కుమార్,జెల్ల శ్రీనివాస్, చరణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో కేక్ కట్ చేసిన మాజీ కో అప్షన్ మెంబెర్



**ఆందోల్,డిసెంబర్25(సూర్య రేఖ)** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల కేంద్రంలో క్రిస్మస్ వేడుకల్లో కో అప్షన్ మెంబెర్ అబేద్ అలీ కేక్ కట్ చేసి గ్రామస్థులతో సంబరాలు చేసుకున్నారు.క్రిస్మస్ వేడుకల్లో భాగంగా బుధవారం నడిమీదొడ్డి సంసాన్ ఇంటి వద్ద నుంచి పాస్టర్ జార్జ్ అబ్రహంతో కలిసి జెండాను కాలనీ వాసులు ఊరేగింపుగా ఆటపాటలతో మెథడిస్ట్ చర్చ్ వద్దకు చేర్చారు.అనంతరం మాజీ కో అప్షన్ మెంబెర్ అబేద్ అలీతో కలిసి కేక్ కట్ చేసి చర్చ్ ముందు సంబరాలు జరుపుకున్నారు.కాలనీ వాసుల పిలుపు మేరకు వచ్చిన అబేద్ అలీని చర్చ్ కు తనవంతు కృషి చేయాలని కోరగా చర్చ్ కి కిటికీల గ్లాస్ లను అందించాలని కోరగా వెంటనే తను చేయిస్తానని హామీ ఇచ్చారు. దానికి కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.మండల మాజీ కో అప్షన్ మెంబెర్ అబేద్ అలీ మాట్లాడుతూ..మండలంలో ఎవ్వరు ఏమి అడిగినా తన వంతు సహాయం చేయడానికి వెనుకడనని తెలిపారు.అంతకుముందు పాస్టర్ జార్జ్ అబ్రహం ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి అబేద్ అలీని ఆశీర్వదించారు.వారికి కాలనీ వాసులు ప్రత్యేకంగా శాలువా పులమాలతో సత్కరించారు.ఈ వేడుకల్లో మాజీ కో అప్షన్ సభ్యులు అబేద్ అలీ కుమారుడు సయ్యద్,కాలనీ వాసులు పాల్గొని చర్చ్ నుంచి పాస్టర్ ప్రత్యేక ప్రార్ధనలు చేస్తూ ఆటపాటలతో ఊరేగింపుగా ముందుకు కొనసాగారు.

# శ్రీతేజ్ కుటుంబానికి రూ.2 కోట్ల పరిహారం : అల్లు అరవింద్




ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని సంధ్య థియేటర్ వద్ద డిసెంబర్ 4న రాత్రి జరిగిన తొక్కిసలాట ఘటనలో రేవతి అనే మహిళ మృతి చెందగా.. ఆమె కుమారుడు శ్రీతేజ్‌కు గాయాలవగా.. ప్రస్తుతం శ్రీతేజ్ కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. కాగా ఇవాళ ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు, నిర్మాత అల్లు అరవింద్ తో కలిసి కిమ్స్ ఆస్పత్రిలో శ్రీతేజ్‌ను పరామర్శించారు. కుటుంబసభ్యులు, డాక్టర్లతో మాట్లాడి శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రేవతి కుటుంబానికి పుష్ప టీం రూ.2 కోట్లు పరిహారం ప్రకటించింది. అల్లు అర్జున్ రూ.కోటి, సుకుమార్ రూ.50 లక్షలు, మైత్రీ మూవీ మేకర్స్ రూ.50 లక్షలు ప్రకటించగా.. పరిహారం చెక్కులను అల్లు అరవింద్ ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజుకు అందజేశారు. ఈ మేరకు అల్లు అరవింద్, దిల్ రాజు కలిసి శ్రీతేజ్ కుటుంబసభ్యులకు నేడు చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీతేజ్ కుటుంబానికి మా తరపున మొత్తం రూ.2 కోట్ల పరిహారం అందజేస్తున్నామని.. శ్రీతేజ్ కోలుకుంటున్నాడని అల్లు అరవింద్ అన్నారు. శ్రీతేజ్ త్వరలోనే పూర్తిగా కోలుకుంటున్నామని ఆశిస్తున్నామన్నారు. అనంతరం దిల్ రాజు మాట్లాడుతూ..శ్రీతేజ్ త్వరగా కోలుకుంటున్నాడు. నిన్నటి నుంచి ఇప్పటివరకు రికవరీ వేగంగా ఉందన్నారు. శ్రీతేజ్ 72 గంటల నుంచి వెంటిలెటర్ లేకుండా ఉన్నాడు. పరిహారం సొమ్ము సద్వినియోగం అయ్యేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.

# స్టైలిష్‌గా చిరంజీవి కొత్త లుక్



క్లాస్, మాస్, యాక్షన్, కామెడీ, డ్యాన్స్.. ఇలా ఏ జోనర్‌లోనైనా ప్రేక్షకులను ఇంప్రెస్ చేయాలంటే చిరంజీవి తర్వాతే ఎవరైనా అంటే అతిశయోక్తి కాదు. ఇండస్ట్రీకి బ్లాక్ బస్టర్ హిట్స్ ఇచ్చి మెగాస్టార్‌గా సక్సెస్‌ఫుల్ జర్నీని కొనసాగిస్తున్నాడు చిరు. గతేడాది చిరంజీవి టైటిల్ రోల్‌లో నటించిన భోళా శంకర్ బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టింది. ఈ స్టార్ యాక్టర్ ప్రస్తుతం విశ్వంభర సినిమాతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. మల్లిడి వశిష్ఠ దర్శకత్వంలో సోషియో ఫాంటసీ నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీ షూటింగ్ దశలో ఉంది. తాజాగా చిరు స్టైలిష్ లుక్‌తో కెమెరాకు స్టన్నింగ్ ఫోజులిచ్చాడు. చిరంజీవి బ్లాక్ గాగుల్స్ పెట్టుకుని గ్రీనరీలో మెస్మరైజింగ్ మ్యానరిజంతో ఫొటోలు దిగాడు. ఇప్పుడీ ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఏజ్ అనేది కేవలం ఓ నంబర్ మాత్రమేనంటూ తాజా స్టిల్స్‌తో చెప్పకనే చెబుతూ.. యంగ్ హీరోలకు పోటీనిచ్చేందుకు రెడీ అంటున్నాడు చిరు . ఇంతకీ చిరంజీవి సర్‌ప్రైజ్ లుక్‌లో కనిపించడం వెనుక స్పెషలేమైనా ఉందా..? అంటూ తెగ చర్చించుకుంటున్నారు అభిమానులు, సినీ జనాలు. విశ్వంభర చిత్రాన్ని 2025 జనవరి 10న గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్టు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. ఈ చిత్రాన్ని యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ, ప్రమోద్ విక్రమ్ తెరకెక్కిస్తుండగా.. ఆర్ఆర్ఆర్ ఫేం లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే లాంచ్ చేసిన విశ్వంభర టైటిల్ లుక్, కాన్సెప్ట్ వీడియో మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ.. సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాయి. మరోవైపు దసరా డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల డైరెక్షన్‌లో ఓ సినిమాకు సంతకం చేశాడు చిరు.



# క్రిస్మస్ స్పెషల్ పోస్టర్..

## బాలకృష్ణ డాకు మహారాజ్ టీం ఇదే

నందమూరి బాలకృష్ణ టైటిల్ రోల్ పోషిస్తున్న చిత్రం డాకు మహారాజ్ ఎన్‌బీకే 109గా తెరకెక్కుతున్న ఈ మూవీకి బాబీ దర్శకత్వం వహిస్తున్నాడు. జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. కాగా మేకర్స్ క్రిస్మస్ కానుకగా స్పెషల్ పోస్టర్ విడుదల చేశారు. క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ సినిమాలోని లీడ్ క్యారెక్టర్లను పరిచయం చేశాడు. బాలకృష్ణ ఓ వైపు గండ్రగొడ్డలి చేతబట్టి కనిపిస్తుండగా.. మరోవైపు ఊర్వశి రౌటేలా పిస్తోల్ పట్టుకుంది. బాబీడియోల్, ప్రగ్యాజైశ్వాల్, శ్రద్దాశ్రీనాథ్ పాత్రలు ఎలా ఉండబోతున్నాయో హింట్ ఇచ్చేశాడు. తాజా లుక్ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది. ఇప్పటికే విడుదల చేసిన హై ఎనర్జిటిక్ నెట్టింట వైరల్ అవుతోంది. ఈ మూవీలో బాలీవుడ్ డ్యాన్సింగ్ క్వీన్ ఊర్వశి రౌటేలా, శ్రద్దా శ్రీనాథ్ ఫీమేల్ లీడ్ రోల్స్ పోషిస్తుండగా.. బాబీ డియోల్ విలన్‌గా నటిస్తున్నాడు. ప్రగ్యాజైశ్వాల్, చాందినీ చౌదరి ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ మూవీని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ , సాయి సౌజన్య సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. టెక్సాస్‌లోని డల్లాస్‌లో 2025 జనవరి 4న Texas Trust CU Theatreలో సాయంత్రం 6 గంటల నుంచి ప్రీ రిలీజ్ ఈవెంట్ జరుగనుంది.



# నేను రాత్రంతా తాగేవాడిని..

### తన వ్యసనాల గురించి అమీర్‌ఖాన్ షాకింగ్ కామెంట్స్

ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఉన్న లీడింగ్ యాక్టర్లలో టాప్‌లో ఉంటాడు బాలీవుడ్ స్టార్ యాక్టర్ అమీర్ ఖాన్ ప్రస్తుతం నిర్మాతగా, యాక్టర్‌గా బిజీగా ఉన్న అమీర్ ఖాన్ హీరోగా సితారే జమీన్ పర్ చేస్తున్నాడు. తాజాగా తన వ్యసనాల గురించి షాకింగ్ విషయాలు బయటపెట్టాడు అమీర్ ఖాన్. తన కెరీర్‌లో ఒక్కోసారి రాత్రంతా తాగేవాడినన్నాడు. బీటౌన్ మిస్టర్ పర్‌ఫెక్ట్ బ్రాండ్ ఇమేజ్ ఉన్నప్పటికీ.. అమీర్‌ఖాన్ తనకు తాను అంతర్గతంగా చాలా సమస్యలతో పోరాడాల్సి వచ్చిందంటూ చెప్పుకొచ్చాడు. ఓ చిట్‌చాట్‌లో దీని గురించి అమీర్ ఖాన్ మాట్లాడుతూ.. నేను మద్యానికి బానిసను. అంతేకాదు నేను రాత్రంతా తాగిన సందర్భాలు ఉన్నాయి. నా వ్యక్తిగత ఆరోగ్యం, శ్రేయస్సుతో సంబంధం లేకుండా స్మోక్ చేసేవాడిని. ఈ అలవాట్లు నా జీవితానికి, నా కెరీర్‌కు కూడా హానికరమని నాకు బాగా తెలుసు, కానీ నేను మాత్రం వాటిని అంతం చేయలేకపోయాను. ఈ క్రమంలో నేను సినిమాను ఎక్కువగా ప్రేమించడం మొదలుపెట్టాను. అదే నా జీవితాన్ని మార్చింది. సినిమా పట్ల నాకున్న ప్రేమ నా వ్యసనాలకు చెక్ పెట్టేలా చేసింది. అలా చివరికి నా అలవాట్లను వదిలిపెట్టానంటూ చెప్పుకొచ్చాడు అమీర్ ఖాన్. సితారే జమీన్ పర్ సినిమాకు అమీర్ ఖాన్ నిర్మాతగా కూడా వ్యవహరిస్తున్నాడు. మరోవైపు రజనీకాంత్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న కూలీలో అతిథి పాత్రలో నటిస్తున్నాడు. హొంబ్యానర్ అమీర్ ఖాన్ ప్రొడక్షన్స్‌పై సన్నీడియోల్, ప్రీతి జింటా కాంబోలో తెరకెక్కుతున్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా లాహోర్ 1947 చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాడు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,